
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 25, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## భూ భారతితోనే భూసమస్యలు పరిష్కారం



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు
# భారీ సన్నాహాలు



2లో..

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త:

బీఆర్ఎస్( భారత రాష్ట్ర సమితి )ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లోని ఎలుకతుర్తి సమీపంలో ఏర్పాటుచేసిన రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా బి ఆర్ ఎస్ శ్రేణులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. నాడు తెలంగాణ ఉద్యమ సందర్భంగా ఆనాటి టిఆర్ఎస్ పార్టీ 2009లో హనుమకొండ ప్రకాష్ రెడ్డి లో నిర్వహించిన విశ్వరూప సభ 10 లక్షల మందికి పైగా జన సమీకరణ చేసి భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తలపెట్టిన రజతోత్సవ సభ కానీ విని ఎరుగని రీతిలో నిర్వహించాలని భారీగా ఏర్పాటు చేస్తున్నారు.

- 100 కోట్ల ఖర్చుతో చరిత్రలో నిలిచిపోయేలా పకడ్బందీ ఏర్పాట్లు
- 200 ఎకరాల్లో బహిరంగ సభ
- బాహుబలి సెట్టింగ్ తో ప్రధాన వేదిక
- 1200 ఎకరాల్లో వాహనాలకు పార్కింగ్, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా
- 2000 మంది వాలంటీర్లు
- పది లక్షల మందికి వాటర్ బాటిల్‌లు మజ్జిగ ప్యాకెట్‌లు
- ప్రతి నియోజకవర్గ నుంచి 25 వేల మందికి తగ్గకుండా సమీకరణ..



# టార్గెట్... హిడ్మా..



2లో..

- రణరంగంగా మారిన కర్రెగుట్టలు జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు
- మూడురోజులుగా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్
- గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు
- ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి...
- అడవిలోకి వెళ్లవద్దని ఆదివాసీలకు హుకుం
- ఇద్దరు జవాన్లకు గాయాలు

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:

తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు అటవి ప్రాంతం రణరంగంగా మారింది. వాజేడు వెంకటాపురం సరిహద్దులలో ఉన్న కర్రెగుట్టలపై బాంబుల మొతలు మోగుతున్నాయి. తెలంగాణా చత్తీస్గఢ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మావోయిస్టు సభ్యులు, కేంద్రకమిటీ సభ్యులు కర్రెగుట్టలను సేఫ్ జోన్ గా భావించి ఆ ప్రాంతంలో తలదాచుకున్నట్లు కేంద్ర,రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలతో గత మూడురోజులుగా కర్రెగుట్టలు ను చుట్టుముట్టాయి.



## సరస్వతి పుష్కరాల పనుల్లో
# ఎలాంటి జాప్యం జరగొద్దు



జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే..

16లో..







# టార్గెట్...హిడ్మా...?

మొదటిపేజీ తరువాయి

కర్రెగుట్టలను భద్రతా బలగాలు నాలుగు వైపులా చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. గురువారం హెలీకాప్టర్లు డ్రోన్ల సహాయంతో మావోల స్థావరాలను లక్షంగా చేసుకొని పెద్దఎత్తున బాంబులు వేయడంతోపాటు క్యాబింగ్ చేపట్టడంతో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లకు గాయలైనట్లు తెలిసింది. పెద్ద ఎత్తున మావోలు గాయపడే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్ కౌంటర్ ను బస్తర్ ఐజి సుందర్ రాజ్ దృవీకరించారు.

### గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు...

గురువారం కర్రెగుట్టల సమీపంలోని చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి బీమారంపాడు పూజరికాంకేర్ గ్రామాలకు వెళ్లిన మీడియా బృందానికి ఆ గ్రామాల్లో నిషిద్ద వాతావరణం నెలకొంది. మూడురోజులుగా ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యామని పోలీసులు గ్రామాలు విడిచి ఆటవి ప్రాంతంలోని వెళ్లవద్దని ఆదేశించారని తెలిపారు. ఉదయం



నుండి సాయంత్రం వరకు ఏంచెయ్యాలో పాలుపొని స్థితిలో ఇళ్లలోనే ఉంటున్నామని తెలిపారు. కర్రెగుట్టలనే లక్ష ్యంగా చేసుకొని గత మూడురోజులుగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. మరో రెండురోజులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగనున్నట్లు తెలుస్తుంది.

### హిడ్మా కోసం కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు...

పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ మాడ్వీ హిడ్మా అలియాస్ లక్షంగా ఆపరేషన్ కర్రెగుట్టలు సాగుతున్నట్లు సమాచారం. కర్రెగుట్టల్లో హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాలు పసిగడ్డడంతోనే ఆపరేషన్ హిడ్మా లక్షంగానే కూబింగ్ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బస్తర్ ఐజి సుందర్ ముగ్గురు మహిళా మావోయిస్టులు చనిపోయారని ప్రకటించిన నేపద్యంలో వారు పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ సభ్యులుగా బావిస్తున్నారు. దీంతో ఖచ్చితంగా హిడ్మా ఉండవచ్చని ఓ అంచనాకు వచ్చినట్లు రూడీ అవుతుంది.హిడ్మా కర్రెగుట్టల్లో ఉంటే మరికొందరు అగ్రనేతలు అక్కడే ఉండే అస్కారం లేకపోలేదు.ఈ క్రమంలో ఆపరేషన్ మరింత పకడ్బందీగా సాగే అవకాశం ఉంది. కర్రెగుట్టల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు తెలంగాణా రాష్ట్ర కమిటీ అగ్రనేతలు అక్కడే మకాం వేసినట్లు ఉన్నతాధికారులు ఓ అంచనాకు వచ్చారు.ఎన్ కౌంటర్ ఘటనా ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆయుధాలు మందుగుండి సామాగ్రి ఇతర నిత్యవసర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

### కంటిమీద కునుకు లేని గిరిజన గూడేలు...

చత్తీస్గఢ్ అటవి ప్రాంతంలోని కర్రెగుట్టల్లో జరుగుతున్న తాజా పరిస్థితుల్లో ఆదివాసీల జీవనం కడుదమనీయంగా తయారైంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఉంది వారి జీవన గమనం.. తినడానికి నిత్యవసర వస్తువులు కావాలన్ని ఎటుపోలేని పరిస్థితి వెళ్లామంటే వెళ్లనీయరు తినాలన్నా కష్ తరమైన పరిస్థితి అటవి ప్రాంతంలోని బాంబుల మోతతో ఆదివాసీ చిన్నారుల పరిస్థితి అత్యంత దమనీయంగా మారింది. ఎన్నడూ చూడని శబ్దాలు అలజడులతో ఆదివాసీలు బ్రతుకు జీవుడా అంటు జీవనాన్ని సాగిస్తున్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు భారీ సన్నాహాలు

మొదటిపేజీ తరువాయి

ఎలుకతుర్తి సమీపంలో 12 ఎకరాల విస్తీర్ణంలో సభ ఏర్పాట్లను మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ లతో పాటు మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, ఓడి తల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్ మాలోటు, కవిత తదితరుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. సభ ఏర్పాట్లను బుధవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా పర్యవేక్షించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

### 100 కోట్ల ఖర్చుతో భారీ సన్నాహాలు..

గత ఎన్నికల్లో ఓటమిపాలైన అనంతరం గత 16 నెలలుగా అడపాదడపా మీడియా సమావేశంలో తప్ప బయటికి రాని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టబోతున్న సందర్భంగా జరగబోయే రజతోత్సవ సభను 100 కోట్ల ఖర్చుతో హైటెక్ హంగులతో చరిత్రలో నిలిచిపోయే విధంగా జరపాలని బిఆర్ఎస్



శ్రేణులు భావించి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 1200 ఎకరాల్లో సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే మాజీ మంత్రులు హరీష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించి వెళ్ళగా గురువారం మాజీ ఎంపీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొందరు మహిళ నేతలతో కలిసి వచ్చి పరిశీలించారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్వాహకులకు సహించారు..



### మండలాలు నియోజకవర్గస్థాయిలో సమీక్ష సమావేశాలు..

సభను విజయవంతం చేసేందుకు టీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ జడ్పీ చైర్మన్లు మాజీ ఎమ్మెల్సీ లు నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా సమీక్ష సమావేశంలో ఏర్పాట్లు చేస్తున్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటికే ప్రచారాలు ముమ్మరం చేశారు. ప్రచార కార్యక్రమాల్లో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ తో పాటు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జనగామలో ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఘన్పూర్ లో మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మహబూబాబాద్ లో మాజీ ఎంపీ కవిత ఎమ్మెల్సీ రవీందర్రావు హన్మకొండ వరంగల్ లో దాస్యం వినయ్ భాస్కర్ మండపల్లి నరేందర్ పరకాల లో చల్ల ధర్మారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ములుగు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు మాజీ జడ్పీ చైర్పర్సన్ నాగజ్యోతి తదితరులు సభకు జనాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.





# పార్టి బలోపేతానికి కృషిచేసిన కార్యకర్తలకు అండగా నిలవడం హర్షించదగినది



గార్ల, ఏప్రిల్24 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్పార్టి కష్టకాలంలో పార్టిని నమ్ముకొని పార్టి జెండాను మోస్తు బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలను గుర్తించడం హర్షించదగిన విషయమని మండల కాంగ్రెస్ పార్టి కార్యనిర్వహక అద్యక్షులు, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్బేగం అన్నారు. గురువారం స్థానిక మండల పార్టి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతు తెలెంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి ఆద్వర్యంలో పార్టి పటిష్టత పరమావదిగా, ప్రజా సంక్షేమమే ద్యేయంగా పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు ఉత్సాహాన్ని అందిస్తు రాబోవు కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్పార్టి మరోసారి అధికారంలో నిలవడమే ద్యేయంగా సాగుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్పార్టి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్గౌడ్,లకు కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దకాలంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అధికారంలో లేకపోయినా అధికారంలో ఉన్న బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల పక్షాన నిలబడి ఎండగడుతు అలుపెరగని పోరాటాలు చేసిన కార్యకర్తలకు కొత్త ఉత్సాహంను ఇస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు దీకొండ రాము, జర్పుల బప్పుద్వీరాజ్ నాయక్, వీరన్న, తదితరులున్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారమే భూ భారతి

కొడిమ్యాల–ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు, గ్రామాల ప్రజలకు భూమిపై హక్కులు కల్పించే ఉద్దేశ్యంతో భూ భారతి పథకాన్ని ప్రారంభించిందని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి సమస్యల్ని పారద్రోలి గ్రామాల రైతుల భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి పథకాన్ని ప్రవేశపెట్టిందని గురువారం రోజున మండలంలోని ఎల్.కే గార్డెన్స్ లో పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రజల పాలిట శాపంగా మారిన గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టంను బంగాళాఖాతంలో పడేసామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి చట్టం ప్రభుత్వ పెద్దలకు వరంగా మారిందని.. ప్రస్తుతం ప్రవేశపెడుతున్న భూభారతి చట్టం రైతుల పాలిట వరంగా మారనుందని రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా రైతులకు భూమిపై హక్కులు కల్పించడం మిగతా సమస్యల్ని పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్యం అన్నారు. ఈ భూభారతి చట్టం జూన్ రెండవ తేదీన ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. గతంలో 39.5 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటికి మరల స్టాంపు ద్యూటీలు కట్టించి సమస్యల్ని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా భూముల వివరాలను డిజిటలైజ్ చేసి, అసలైన యజమానులకు భూహక్కులను సమర్ధంగా కేటాయించడం లక్ష్యంగా భూముల రికార్డులను పక్కాగా నిర్వహించడం, భూవివాదాలను తగ్గించడం, రైతులకు ధృవపత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన భూ చట్టాలు 1940 సంవత్సరం చట్టం 1971 సంవత్సరం చట్టంలో తహసిల్దార్ పట్వారిలకు భూ సమస్యలను పరిష్కరించే అవకాశం ఉండేదని కానీ 2020లో అమలు చేసిన భూచట్టం ధరణి లో సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించలేదని ప్రస్తుతం 2025లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం భూమి సమస్యలను పరిష్కరించి ప్రతి రైతుకి తన భూమిపై హక్కు కల్పించడమే లక్ష ్యంగా పెట్టుకొని పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ అన్నారు. మానవునికి భూమికి మధ్య సంబంధం విడదీయరానిదని గతంలో భూ హక్కుల కోసం కొమరం భీం లాంటి వ్యక్తులు పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసిల్దార్ రమేష్ ఎంపీడీవో స్వరూప, మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, ఇన్చార్జి ఎపిఎం పద్మ, ఆర్ ఐ కరుణాకర్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్, మల్యాల సిఐ నీలం రవి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, పాక్స్ చైర్మన్ కొడిమ్యాల రాజనర్సింగరావు, పూడూర్ పాక్స్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొడిమ్యాల ప్రభాకర్ రెడ్డి మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జానజీవన శ్రవంతిలో కలిసిన 14 మంది మావోయిస్టులు

## ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి

## ఎదుట లొంగుబాటు




__వరంగల్ క్రైం ఎప్రిల్ 24 ప్రభాతవార్త__

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు మల్టీ జోన్ 1 ఐజీపీ, ఎదుట వరంగల్ కమీషనరేట్ పరిధిలో గురువారం లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లొంగిపోయిన వారిలో ములుగు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ కమిషనరేట్ పరిధిలోని సభ్యులు ఉన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి, "ఆపరేషన్ చేయూత " వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లొంగిపోయినట్టు పోలీస్ శాఖ ప్రకటించింది. నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 14 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు జానజీవన శ్రవంతిలో కలిసినట్లు తెలిపారు. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీలో పని చేసిన గాలికొండ ఏరియా కమిటీకి చెందిన సభ్యుడు మడవి అంద !! రాజేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి !! ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం లో పని చేసిన ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి. వివిధ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలలో పని చేసిన సభ్యులు మరకం హిడుమే, మడకం జోగి !! కోవాసి జోగి, పోడియం భూమిక !! సోడి కోసి !! వెన్నెల, సోడి బుద్రి !! బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ !! భీమా మిలిషియా, అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు !! అర్జున్, కోర్సా సుక్కు.లు ఉన్నారు. లొంగిపోయిన సభ్యుల్లో పార్టీ సభ్యులు అగ్రనాయకుల ఆదేశాల మేరకు ఛత్తీస్‌గఢ్ ఒరిస్సా రాష్ట్రలలో అనేక పలు విధ్వంసకర సంఘటనలలో పోలీసులపై దాడి చేసిన ఘటనలలో అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన పలు సంఘటనలలో పాల్గొన్నారని ఐజిపి తెలిపారు. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నదని అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారి పునరావాసం కొరకు సదుపాయాలు కల్పించడం జరుగుతున్నదని అన్నారు. వారిపై మీద ప్రకటించబడిన రివార్డు 24 గంటలలోపు బ్యాంక్ డిడి రూపంలో అందచేయడం జరుగుతుందని తెలిపారు. అజ్ఞాతంలోని మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్నీ తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్

## రామచంద్రు నాయక్



__మహబూబాబాద్,ప్రభాతవార్త:__

రైతు సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచిందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి హాజరై తెలంగాణ గీతం ఆలపించి, రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూరైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణ మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం, బోనస్ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్!! చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.!! ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సర్వే చేసి హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు. రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు. గ్రామాలలో మొక్కలు నాటాలని, రైతులు ఆధునిక పంటలపై మొగ్గ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్చాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవ తత్వం మైందన్నారు. గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించిందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్డివో కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఐఎంఏ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

__జనగామ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :__




కాశ్మీర్‌లోని పహల్గామలో టెర్రరిస్టుల దాడిని నిరసనగా జనగామ ఐఎంఏ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనగామ జిల్లా ఐఎంఏ అధ్యక్షులు డా.జె.బాలాజీ అధ్యక్షత వహిస్తూ కాశ్మీర్‌లోని పహల్గామలో జరిగిన దాడిని తీవ్రంగా నిరసిస్తూ ఐఎంఎ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఎంఏ అధ్యక్షుడు డా.బాలాజీ మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తూ మన దేశ ప్రధానమంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దేశంలో ఉన్న ప్రతీ ఒక్కపౌరుడు అండగా ఉండాలని కోరారు. జరిగిన సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి, డాక్టర్ శ్రీనవాస్, డాక్టర్ భిక్షపతి, డాక్టర్ ఎ.శ్రీకాంత్, డాక్టర్ స్వప్నరాథోడ్, డాక్టర్ రజని, డాక్టర్ స్వప్న, డాక్టర్ గోపిచంద్, డాక్టర్ గౌతమ్‌రెడ్డి, డాక్టర్ రఘు, డాక్టర్ అనుప, డాక్టర్ రజిత, మెడికల్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నక్సలైట్లు అరెస్ట్

__ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :__

భూ వివాదాన్ని పరిష్కరించేందుకుగాను నక్సలైట్ల పేరుచెప్పి బెదిరించి డబ్బులు డిమాండ్‌చేసిన నకిలీ నక్సలైట్లతోపాటు మరో వ్యక్తిని అరోస్టుచేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జనగామ మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామానికి చెందిన మద్దుల మల్లారెడ్డి, మద్దుల తిరుమలరెడ్డి మధ్య భూ వివాదం ఉండగా, దాని పరిష్కారం కోసం తిరుమలరెడ్డి అనే వ్యక్తి కొత్తగూడెంకు చెందిన మెరుగు శ్యాంబాబు, జిలుగు సోమన్‌రాజు అనే ఇద్దరు వ్యక్తులతోపాటు టవర్ సాంబ అలియాస్ కంకణాల రాజిరెడ్డి, అలియాస్ శ్యాంకుమార్‌లు తాము నక్సలైట్ల మని చెప్పి బెదిరించి భూ సమస్య పరిష్కరిస్తామని చెప్పి మల్లారెడ్డిని డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాగా, ఈవిషయమై మల్లారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బచ్చన్నపేట మండలం వికాస్‌నగర్‌కు చెందిన మద్దుల తిరుమల్‌రెడ్డి (ఎన్‌పీడీసీఎల్ ఎంప్లాయ్), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సన్యాసి బస్తికి చెందిన ఇద్దరు మెరుగు శ్యాంబాబు (ఎలక్ట్రిషియన్), జీలుగు సోలోమన్‌రాజ్ (పెయింటింగ్ వర్కర్)లను అరెస్టుచేసి జనగామ కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఎవరైనా కొత్తవ్యక్తులు భూ వివాదం పరిష్కరిస్తామని డబ్బులు డిమాండ్ చేసినా లేదా నక్సలైట్ల పేరుచెప్పి బెదిరించినా పోలీసులకు సమాచారం అందించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో వంద డయల్‌కు ఫోన్‌చేయాలని తెలిపారు.

## పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయంచేయాలి

__ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :__



రాష్ట్రవ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని పార్ట్ టైం అధ్యాపకులు ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు కు విజ్ఞప్తి చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల బృందం కే. కేశవరావు నివాసంలో కలిసి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినారు. పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్ ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు మా దృష్టికి వచ్చాయి మీ సమస్యలను పరిష్కరించడానికి తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను అప్పటికప్పుడు ఫోన్ ద్వారా అధికారులకు తెలిపారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన కేశవరావు కు డాక్టర్ తిరునహరి శేషు డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ డాక్టర్ మోహన్ డాక్టర్ జ్యోత్స్న కృతజ్ఞతలు తెలియజేశారు.




## మహాసభకు కదం తొక్కి రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత**

మహదేవపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మహాసభకు కదం తొక్కి రజతోత్సవాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండల నాయకుల సమక్షంలో గోడ ప్రతులను గురువారం ఆవిష్కరించారు. మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ఈనెల 27న ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, పలు చోట్ల అంటించడం జరిగిందని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఊరు, వాడ కదలివచ్చి, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, టౌన్ అధ్యక్షుడు కూర తోట రాకేష్, మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, కాళేశ్వరం మాజీ దేవస్థాన చైర్మన్ పోత వెంకటస్వామి, మెరుగు శేఖర్, సీనియర్ నాయకులు కూర తోట శ్రీహరి, ఆనకారి ప్రకాష్, వెన్నంపల్లి మహేష్, తడకల రమేష్, బిఆర్ఎస్ సమ్మన్న, పోలంపల్లి శీను, మెరుగు లక్ష్మణ్, రమేష్ ఇస్తియాక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం

**-తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్**

మరిపెడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఎస్పి ఆదేశానుసారం అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తొర్రూరు డిఎస్పి కె.కృష్ణకిషోర్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పిర్యాదుదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రిజ్‌ను మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం అక్రమ నల్లబెల్లం వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మరిపెడ సర్కిల్‌లో ఎవరైనా అక్రమ వ్యాపారాలకు పాల్పడితే సహించేది లేదని వారిపై పిడియాక్టు కేసులు నమోదు చేస్తామన్నారు. అధిక డబ్బు సంపాదించాలనే దురాశతో కటకటాల్లోకి వెళ్లి తమ జీవితాలను నిర్వీర్యం చేసుకోవద్దన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికప్పుడు కేసులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని పోలీసులను ఆదేశించారు. పిర్యాదుదారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బొలగాని సతీష్‌కుమార్, సంతోష్, సిబ్బంది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చింది

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మొగుళ్లపల్లి రైతువేదికలో భూభారతి అవగాహన**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ధరణిలో ఉన్న లోపాల దృష్ట్యా రైతులు ఇబ్బందులను గమనించి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చినట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లో పభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వే యర్ ద్వారా హద్దులు తో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పహణి కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ధరణి వచ్చిన తరువాత పహణిలో నమోదులు జరగలేదని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గత 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్న చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డిఓ విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ప్రకారం భూ హక్కులు జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవి, తహశీల్దార్ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పది మందికి అన్నదానం చేయడం ఆనందాన్నిస్తుంది

**-సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి**

**-అంబేద్కర్ కూడలి వద్ద సేవా కార్యక్రమాలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 14వ ఆరాధనా మహోత్సవ వేడుకల సందర్భంగా గురువారం భూపాలపల్లిలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సేవా కార్యక్రమములు చేయుటకు సంకల్పం చేయడం జరిగిందని సత్యసాయి సేవాసంస్థల జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ మల్లారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా భక్తులకు, ప్రయాణికులకు స్వామి వారి అన్న ప్రసాదాన్ని (విజిటబుల్ ఫ్రైడ్ రైస్ ) 168ప్యాకెట్లు, 168 పెరుగు అన్నం ప్యాకెట్ల పంపిణీ చేయడంతో పాటు 510 మజ్జిగ ప్యాకెట్లను స్థానిక బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ కార్మికులకు, ప్రయాణికులకు, మునిసిపల్ సిబ్బందికి, అనాధ ఆశ్రమ నారాయ ణులకు, బాటసారులకు అందజేయడం జరిగందని తెలిపారు. పది మందికి అన్నదానం చేయడం, వేసవి కాలంలో చల్లని మజ్జిగని అందిస్తే బాటసారులు చాలా ఆనందిస్తారని శ్రీ సత్యసాయి బాబా వారు బోధించే వారని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ మల్లారెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వర రావు, సాయి భార్గవ, యుగంధర్ రెడ్డి, భిక్షపతి, ప్రశాంత్, జితేందర్‌లు, మహిళలు జానకిదేవి, సుభద్ర, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు ఆగమయ్యే రోజులు వచ్చాయ్

**-రజతోత్సవ సభకు భారీగా గులాబి దండై తరలి రావాలి..**

**-బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి**

**-పంకెనలో ఛలో వరంగల్ గోడ ప్రతుల ఆవిష్కరణ**

పలిమెల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



పలిమెల మండలం బిఆర్ఎస్ నాయకులు, పలిమేల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్‌లు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి భారీగా బిఆర్ఎస్ బహిరంగ సభకు గులాబీ దండై తరలిరావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ గోడ ప్రతులను మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు పలిమేల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి పంకెన గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మండల నాయకుల సమక్షంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఈ నెల 27వ తేదీన జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు పలిమేల మండలం అన్నీ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలోని ప్రజలు ఆగమయ్యే రోజులు వచ్చాయని, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని, ప్రస్తుత ప్రభుత్వం గ్యారంటీలా గారడీ అని, అప్పై, అప్పై అని ప్రజల సమయాన్ని వృధా చేయడమే కానీ రిప్లై మాత్రం శూన్యం అన్నారు. కెసిఆర్ పెట్టినా పథకాలే ప్రజలకు నేటికి శ్రీరామ రక్షానగా నిలుస్తున్నాయని, కాంగ్రెస్ చెప్పినా విధంగా మహిళలకు 2500రూపాయలు, పెన్షన్‌లా పెంపు, నిరుద్యోగ భృతి, నూతన రేషన్ కార్డులు అందలేదన్నారు. ధరఖాస్తు..దరఖాస్తు అంటూ ప్రజలను దగా చేస్తుందని అన్నారు. ఈ తెలంగాణా ప్రజలకు మేలు జరగాలంటే మళ్ళీ కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటూన్నారని, కెసిఆర్ ప్రభుత్వంలో రైతులు సరైన సమయంలో రైతుబంధు అందుకునేవారని, నేడు అది లేదని రైతుబంధు ఎగ గొట్టే పరిస్థితి వచ్చిందని అన్నారు. సభకు ప్రతి ఊరు, వాడల నుండి జనం గులాబీ దండై కదిలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, ఎస్సి సెల్ అధ్యక్షులు పాగె సదవలి, మాజీ మార్కెట్ డైరెక్టర్ బొచ్చు తిరుపతి, పంకెన గ్రామ అధ్యక్షులు మోతె కిష్టయ్య, సీనియర్ నాయకులు పాగె రాజయ్య, కిష్టయ్య, మోహన్, సురేష్, శంకరయ్య, సడవలి, శంకరయ్య, సమ్మయ్య, జనగామ రామ్మూర్తి, ఎర్ని ఊషయ్య, కాల్వపల్లి మధునయ్య, యూత్ నాయకులు పాగె సంతోష్, ఎర్ని సుధాకర్, మోతె ప్రశాంత్, బొచ్చు తిరుపతి, భాస్కర్, తరుణ్, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాతవార్త సుబేదారి:**

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అభినందనలు తెలియజేశారు. హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డేపల్లి లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ధర్మసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించగా జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రానున్న రోజుల్లోనూ ఇదేవిధంగా రాష్ట్రస్థాయి ఫలితాల్లో జిల్లా పేరును ముందు నిలపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్

**ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**ఏప్రిల్ 24, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**



రజితోత్సవ సభ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్ దొంగల ముఠాల పట్ల ప్రజల జాగ్రత్తగా ఉండాలని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. కెసిఆర్, కేటీఆర్,బిఆర్ఎస్ నాయకులారా!! ఎందుకు మీ రజతోత్సవాలు.. ఎవరిని ఉద్దారించ డానికి?? దళితుని ముఖ్యమంత్రిని చేసినందుకా,?? దళితులకు మూడు ఎకరాలు భూమి ఇచ్చినందుకా,??ఋుణ మాఫీ చేసినందుకా??కేజి టు పిజి అమలు చేసినందుకా? దేనికి అయ్యా ఈ సభ.??కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై విషము కాక్కడానికి తప్పా. మీ దగ్గర.. మీ పార్టీ దగ్గర వున్న సబ్జెక్ట్ ఏంటి??టిఆర్ఎస్ పార్టీ నుండి బిఆర్ఎస్ గా మార్చి రెండు సంవత్సరాలకే రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం కేసీఆర్.. బి. ఆర్. ఎస్ మానసిక దౌర్భాగ్యం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు!!కేసీఆర్ కి నిజంగా నిజాయితీ ఉంటే తెలంగాణ ఉద్యమ సమయం లో మీ కుట్రలకు బలి అయి ప్రాణ త్యాగం చేసిన 1400 వందల అమరుల కుటుంబాలకు కుటుంబానికి 25 లక్షల చొప్పున 27 నాడు జరగబోయే సభ లో నువ్వు అక్రమంగా సంపాదించినా సొమ్ము ని ఇవ్వాలి..10 లక్షల మందితో సభ ఏర్పాటు చేయబోతున్నాము అని చెప్తున్న బిఆర్ఎస్ నాయకులు వాళ్ళు దోచిన ప్రజల లక్షల కోట్ల సొమ్ముతో జనం ని తరలించాలని కలలు కంటున్నారు.. ఆది కుదరదు అని బండ కేసి కొట్టిన అర్థం కాలేదా..??ఈ సభ కి బిఆర్ఎస్ మీరు దోచిన వేల కోట్ల నుంచి రూ. 500 కోట్లు..తీస్తున్నారు.. ఆది ప్రజలకు తెలుసు!!గత 10 సంవత్సరాలు అధికారం లో ఉండి అక్రమంగా సంపాదించిన సొమ్ము ఖర్చు చేస్తూ ప్రజలను మళ్ళీ ఒకసారి మోసం చేయడానికి సిద్ధం అవుతున్నా బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు బుద్ధి చెప్పాలి. తరమాలి.కోవర్ట్ ఆపరేషన్ ఎక్స్పర్ట్ ఊసరవెల్లి దయాకర్ రావు రోజుకి ఒక్క ప్రెస్ మీట్ పెడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పడిపోతుంది అని చిలుక జోష్యం చెప్తున్నాడు .దయాకర్ రావు నీ మానవరాలి వయసు ఉన్న అమ్మాయి పై సుమారు 50 వేలా ఓట్ల తో ఓడిపోయిన ఇంకా సిగ్గు రాలేదు నీకు.నేడు ఇందిరమ్మ రాజ్యం లో మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఈ సంక్షేమ పథకాలను ఓర్వలేక ఈ బిఆర్ఎస్ దొంగల ముఠా కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తుంది.ఈ నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం తో తమ పార్టీ ఇక తెలంగాణ లో భవిష్యత్తు ఉండదు అని గమనించిన బిఆర్ఎస్ నాయకులు అసహనం తో ప్రజలను గందరగోళనికి గురించేస్తున్నారు ఇది ప్రవజలం, పైతలం, వేంధావులం గమనించాలి.అధికారం కోల్పోయిన 16 నెలల కే తాము దోచుకున్న అవినీతి సొమ్ము తో ప్రజలను అయమయానికి గురి చేయడం వీళ్ల నీచ రాజకీయనికి పరాకాష్ట.గతంలో రైతులు పండించిన పంట కు గిట్టుబాటు ధర మరియు వరికీ బోనస్ అడిగితే రైతులకు బేడీలు వేసిన చరిత్ర ఈ బిఆర్ఎస్ పార్టీ ది కానీ,నేడు మన ప్రజా ప్రభుత్వం లో వరికీ రూ.500 బోనస్ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తున్న మన ప్రజా ప్రభుత్వం.. ధరణి పేరుతో తాము దోచుకున్న 10000 ఎకరాలు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోతుంది అని గమనించిన కెసిఆర్ తన పెంపుడు కుక్క ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేత ప్రభుత్వం పడిపోతుంది.అని వ్యాఖ్యలు చెప్పించడం వల్ల అసహనానికి నిదర్శనం. ప్రజలారా, కార్మిక కర్షకుల్లారా ఈ మీటింగుకు వెళ్లకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మీకు తెలియ జేస్తున్నాను అని జంగా రాఘవరెడ్డి అన్నారు.

# జన్ పాక్ట్ లో ఉద్యోగాలు సాధించిన పింగిళి కళాశాల విద్యార్థినులు

**ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం ఏప్రిల్ 24 :**

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కామర్స్ !! వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం మరియు తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రముఖ కార్పోరేట్ సంస్థ జెన్ పాక్ట్ లో ఇటీవల 18 మంది విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి, కామర్స్ విభాగాధిపతి డా. ఏ సారంగపాణి, టీఎస్ కేసి కోఆర్డినేటర్ పి.డి సుజాత, నియమితులైన విద్యార్థులతో హనుమకొండ జిల్లా కలెక్టరెట్ లో కలెక్టర్ ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ప్రావీణ్య అభినందనలు తెలిపి, ఈ నియామక ప్రక్రియ నిరంతరం కొనసాగాలనీ పింగిళి కళాశాల విద్యార్థినీలు మిగతా విద్యార్థినులకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.సుమలత, డా. పి. సురేష్, టి ఎస్ కె సి మెంటర్ మొహమ్మద్ రఫీ మొదలగువారు పాల్గొన్నారు.



# పహాల్గం ఘటన పిరికిపంద చర్య.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.**



**శాయంపేట, ఏప్రిల్ 24,(ప్రభాతవార్త)** జమ్మూకాశ్మీర్లోని పహాల్గంపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అభివర్ణించారు. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి దాడికి నిరసనగా గురువారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని దెబ్బతీయలేరని అన్నారు. ఉగ్రవాదం పై కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కోరారు. భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన సమయం ఇది అని అన్నారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణి,చిందం రవి,దుబాసి కృష్ణమూర్తి, రఫీ, నిమ్మల రమేష్,మారపల్లి రాజేందర్,రాజు,కట్టయ్య,మస్క కుమార్, జగన్, వీరన్న,రాము తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ లో లాల్ బహదూర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 24 :**



స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఇంటర్మీడియట్ గ్రూపులో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విదార్థులకు ఆత్మీయ సత్కారం జరిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. అరుణ రావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాల విదార్థులు కార్పోరేట్ కాలేజి విదార్థులకు ధీటుగా ఫలితాలు సాధించి సత్తా చాటారని, దీనికి విదార్థుల తల్లిదండ్రుల తోడ్పాటు ఉందన్నారు. మరియు కళాశాల అధ్యాపకులు కూడా చొరవ చూపి విధ్యార్థులు మంచి మార్కులు సాధించే విధంగా కృషి చేసారన్నారు. దీనికి కళాశాల యాజమాన్లం ఉన్నానియూ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మరియు ఎగ్జిబిషన్ సొసైటి వారు విదార్థులను అభినందించారు. కళాశాలకు చెందిన అభిజ్ఞు బందు బిపిసి విభాగంలో 984/1000, కె పృథ్వి. 912 మార్కులు, ఎంపీసీ విభాగంలో ఆశ్రిత 961, ఏ. హేమనిధి 946 మారులు. సిఇసి . విభాగంలో కే. భాగలక్ష్మి ్మ 928 మార్కులు : ఎంపీసీ ప్రధమ సం++ర విద్యార్థి సంతోష్ మహేంద్ర 427/470, సిహెచ్ సుకృతి 405 బి పి సి నుంచి హుస్నా రఫియ 393/440, హెచ్ ఈ సి ప్రధమసంవత్సర విద్యార్థి మహాలక్ష్మీ ్మ 457/500, సి ఈ సి ప్రధమ సంవత్సరం నుండి టీ. వినయ్ 454 మార్కులు సాధించారని తెలియజేసారు. వరంగల్ నగరంలో ఎయిడెడ్ విధ్యా సంస్థలలోకి లాల్ బహదుర్ కళాశాల ఉత్తను, నాణ్యమైన విధ్యను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులువిద్యార్థులను అభినందించ డముతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

# ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించిన న్యూ లయోలా హై స్కూల్

**ఏప్రిల్ 24, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**



హనుమకొండ కుమార్ పల్లి లోని న్యూ లయోలా హై స్కూల్లో జమ్మూ కాశ్మీర్ లోని ఫహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన టూరిస్టులకు న్యూ లయోలా కాలేజ్ స్కూల్ యాజమాన్యం, స్కూల్ విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు, కొవ్వొత్తులతో ప్రదర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఉగ్రవాదులు ఇకనైనా తమ చర్యలను మానుకోవాలని సామాన్య ప్రజల జీవితాలను తీసే హక్కు ఎవరికీ లేదని శాంతియుతంగా మార్గంలో సమస్యలు పరిష్కరించుకోవాలి, కానీ ఇలా అమాయకుల ప్రాణాలను తీయడం వల్ల మీరు ఏమి సాధించలేరని, ఉగ్రవాద సంస్థలను భారతదేశ ప్రభుత్వం నిషేధించాలని, ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, మనదేశంలోనే కాదు ఇతర దేశాల్లో కూడా ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కరెస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అన్నారు. కుటుంబం తన ఇంటి పెద్దని గాని, ఇంట్లో మనిషిని గాని కోల్పోతే ఎంత బాధ ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలుసు, అలాంటిది కళ్ళముందే తమకు కుటుంబ సభ్యులను చంపుతుంటే ఆ ఆవేదన జీవితాంతం తట్టుకోలేకుండా పోతుంది, కాబట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో న్యూ లయోలా హై స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ కర్రే చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాత్రి పది తర్వాతే ఇసుక లారీలను రోడ్డు పై అనుమతి ఇవ్వండి

- జిల్లా కలెక్టర్ ని కోరిన ఆదివాసీ నవనిర్మాణ సేన
- రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి..
- మంత్రి సీతక్క ఈ అంశంపై దృష్టి సారించాలి...
- లారీల వేగాన్ని నియంత్రించాలని వినతి...
- రోడ్డు ప్రమాదాలను నివారించే బాధ్యత ప్రభుత్వానిదే..
- ప్రమాదం జరిగితే లారీ యజమాని బాధ్యత తీసుకోవాలని డిమాండ్..
- ప్రమాద చట్టాలు లోపభూయిష్టంగా ఉన్నాయని మండిపాటు..
- ప్రమాద చట్టాలను మార్చాలని డిమాండ్...



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఏజెన్సీ ప్రాంతంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స. నరసింహామూర్తి ఆవేదన చెందారు.ఇసుక లారీల అతి వేగం కారణంగానే పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు...బుధవారం రాత్రి ఏటూరునాగారం సమీపంలో తప్పుడు దారిలో వచ్చిన లారీ ద్విచక్ర వాహనం పై వస్తున్న కల్లూరి రవి కిరణ్, మట్టి రవి శంకర్ ల ద్విచక్ర వాహనంని ఎదురుగా వచ్చి బలంగా ఢీ కొట్టడంతో కల్లూరి రవి కిరణ్ అక్కడిక్కడే చనిపోయాడు, మరో వ్యక్తి తీవ్రంగా దెబ్బలు తాకి కోమాలోకి వెళ్ళినాడని నర్సింహామూర్తి తెలిపారు. ఇసుక లారీల అతి వేగం, ఓవర్ టేకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, చరవాణి లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల పదుల సంఖ్యలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు.ఇప్పటికే వందల సంఖ్యలో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని ఆవేదన చెందారు.ప్రభుత్వం ఇసుకను తరలించడంలో ఉన్న శ్రద్ధ రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేయడంలో లేదన్నారు. వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలు రోడ్డు పై ప్రయాణం చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు, ప్రయాణికులు సాధారణ పరిస్థితిలో కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇసుక లారీలను రాత్రి పది గంటలు దాటిన తర్వాత రోడ్డు పై నడిపే విధంగా మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగితే లారీ డ్రైవర్ ప్రమాదానికి గురైన క్షతగాత్రుడిని వదిలేసి పారిపోతున్నారని దీనివల్ల మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టం కింద కేసు నమోదు చేసి పదిలక్షల రూపాయలు బాధిత కుటుంబాలకు చెల్లించే విధంగా చొరవ చూపాలని పోలీస్ అధికారులను కోరినారు. ప్రమాదం జరిగితే లారీకి అన్ని కాగితాలు ఉన్నాయి,కేసు పెట్టుకోండి ప్రమాద భీమా వస్తుందని లారీ ఓనర్లు అహంకారం గా,బాధ్యత రాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.ప్రమాదానికి గురై డబ్బులు లేక, వైద్యం చేపించుకోలేక ఎంతోమంది చనిపోతున్నట్లు ఆయన తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని సంబంధిత లారీ ఓనర్ బాధ్యతగా తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన బాధితుడే లాయర్ ని పెట్టుకొని కోర్టుకు వెళ్లి ఇన్సూరెన్స్ డబ్బులు తెచ్చుకోవడం సాధ్యం కాదన్నారు. ఆలా చేస్తే వచ్చే ప్రమాద భీమాలో లాయరే సగం డబ్బులు తీసుకుంటాడని అన్నారు. ప్రమాదం జరిగిన రెండేళ్లకు మూడేళ్లకు ఆ భీమా వస్తుందని తెలియజేసారు. చాలా మంది ప్రజలకు తెలియక కూడా నష్ట పోతున్నారని అన్నారు. యాక్సిడెంట్ చట్టాల్లో స్పష్టత లేదని పూర్తిగా లోప భూయిష్టంగా ఉందన్నారు. ప్రమాదానికి గురైన వారే కోర్టుల చుట్టూ తిరిగి నష్ట పరిహారం తెచ్చుకోవడం ఏమిటన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాద భీమా కు సంబందించిన చట్టాలను మార్చాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుండీ మే నెల వరకు అత్యధికంగా ఈ ప్రాంతంలో ప్రమాదాలు సభవిస్తున్నా యని అన్నారు. వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, మంగపేట, తాడువాయి మండలాల ప్రజలు, ద్విచక్ర వాహన దారులు రోడ్డు పైకి రావడానికి భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటివరకు చనిపోయిన వారికీ ఎటువంటి ఆర్థిక సహాయం గాని ఇన్సూరెన్స్ గాని అందక బాధిత కుటుంబాలు రోడ్డున పడి ఆందోళన చెందుతున్నాయని ప్రభుత్వానికి తెలిపారు. రోడ్డు పై ప్రయాణం చేసే ప్రయాణికులకు కనీస భద్రత కరువైందన్నారు. లారీల కింద పడి పశువుల కంటే హీనంగా గతిలేని చావులు చస్తున్నారని ఆవేదన చెందినారు. ఇప్పటి వరకు లారీ ప్రమాదాలకు గురై చనిపోయిన వారి వివరాలు సేకరించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల రవాణా భద్రతా దృష్ట్యా లారీలను అడ్డుకుంటామని హెచ్చరించారు...

# నిబంధనలు పాటించని ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు

### రూ.10 వేల నుండి 5 లక్షల వరకు జరిమానా

### డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు



**ములుగు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో మీటింగ్ నిర్వహించారు. ప్రవేట్ హాస్పిటల్ యజమాన్యం తో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాల రావు మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్ యందు ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని ,లేనియెడల , ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 ప్రకారం హాస్పిటల్స్ పై చర్య తీసుకోబడుతాయని, నిబంధనలు పాటించని ప్రవేట్ హాస్పిటల్ కు 10.000(పది వేల రూపాయలు)నుండి 5,00,000( ఐదు లక్షల) వరకు జరిమానా విధించబడతాయని తెలిపారు. పి .సి. పి. యన్. డి. ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని తెలిపారు. ఏవైతే ప్రైవేట్ హాస్పిటల్స్ లింగ నిర్ధారణ చేసినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ లో చేసిన వైద్య సేవలను , హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వ తారీకు లోపల నమోదు చేయాలని ఎస్. ఓ సరూప రాణి ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యానికి హెచ్. ఎం. ఐ .ఎస్ పోర్టల్ గురించి ట్రైనింగ్ ఇచ్చినారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగు పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసెస్ నిర్ధారణమైనప్పుడు జిల్లా కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తల్లి ఆరోగ్యం మరియు పోషణాధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్ ,డెమో. సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. పూర్ణ సంపత్ రావు, ఎస్. ఓ స్వరూప రాణి ,మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డి ఈ ఓ నిఖిల్ మరియు ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యం పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై నిలిచిన నీటితో పొంచి ఉన్న ప్రమాదం

**ములుగు ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రం కోర్టు సమీపంలో జాతీయ రహదారి పైన నిలిచిన నీటి కారణంగా ప్రమాదం పొంచి ఉందని వాహన చోదకులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా వారి పెద్ద ఎత్తున వరద నీరు అక్కడ నిలువ ఉండడం ఆ నీరు ఎటు పోవడానికి మార్గం లేకపోవడంతో రోడ్డుపైనే నిలిచి ఉండడంతో వాహన చోదకులు తీవ్ర సౌకర్యానికి గురవుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణం చేపట్టినప్పటి నుండే ఇదే పరిస్థితి ఉండడం పట్టణవాసులు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. జాతీయ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళుతున్న నేపథ్యంలో నీటి కారణంగా ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వరద నీరు డ్రైనేజీ గుండావెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.



## ములుగు వార్త

# లక్ష్మీదేవిపేటలో స్వచ్ఛత శపథం

__ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):__



పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని లక్మదేవిపేట గ్రామపంచాయతీలో గురువారం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు గ్రామస్తులతో పంచాయతీ కార్యదర్శి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు బానోత్ భాస్కర్, పత్రి దశరథం, నాయకులు చిర్ర వీరస్వామి గజవేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్యదర్శికి సన్మానం....** లక్ష్మదేవిపేట పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్ ను పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆనందం, మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు బానోత్ భాస్కర్, దశరథం, ఇద్దరూ బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, కట్టెకుల వెంకటేష్ పాల్గొన్నారు.

# లేబర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మల్లంపల్లిలో చలివేంద్రం ప్రారంభం

__ములుగు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :__

మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ములుగు జిల్లా లేబర్ ఆఫీసర్ వినోద ఆధ్వర్యంలో భవన కార్మిక సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శ్యాంసుందర్ల పర్యవేక్షణలో గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో తుక్కుల ఐలయ్య, దయ్యాల రవి, అశోక్ గొర్రె కుమార్ మునిపాక రఘుపతి, వీరన్న, అమర్ సింగ్, కుమార్, సారంగం, గుర్రాల అజీష్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి ర్యాంకర్లకు సన్మానం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ఇంటర్ ఫలితాలలో మండలంలోని విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. హన్మకొండ భీమారంలో ఉన్న విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు మంత్రి ధనసరి అనసూయ విద్యార్థులను అభినందించి శాలువలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను పి శశాంక్, 467 ఎల్ చందు, 467 ఏ స్రవంతి 467, బైపిసి విభాగంలో 440 మార్కుల గాను, సంకీర్తన 437, ఎస్ అక్షయ 435, ఈ శ్రావణి 434, మాల్యా 430 అదేవిధంగా సిఈసి విభాగంలో 500 మార్కుల గాను పి నందిని 487, నాగరాజు 461, నాగశ్రీ 458 మార్కులు సాధించినందుకు అభినందించారు. అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సర బైపీసీ విభాగంలో 1000 మార్కులలో దివ్య 994, ఎంపీసీ విభాగంలో వర్షిత్ 993, గీతాంజలి 992, శ్రీవర్ష 990, సహన 990, వర్షిత 989, పూజిత 987 సాధించారని అన్నారు. అంతేకాకుండా మొన్న జరిగిన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో అల్ ఇండియా 20 ర్యాంక్ సాధించిన వేణు ను అభినందించారు. విద్వాన్ కాలేజ్ మేనేజ్మెంట్ ముప్పిడి జగదీశ్వర్ ని మంత్రి ధనసరి సీతక్క సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ కళాశాల మేనేజ్మెంట్ బంధు వెంకట్, యాట మహిపాల్ రెడ్డి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

కాకతీయ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాడు, కాకతీయ వాకర్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ కొవ్వొత్తుల ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ వాకర్స్ క్లబ్ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాంతి,సహనం, ప్రేమ, అనే హిందు భావాలు హిందూ మత సంప్రదాయం, ప్రజలకు అలవాటు పడ్డాయని అంతమాత్రాన భారతదేశ ప్రజలలో పోరాడే తత్వం లేకుండా పోలేదని, పక్క దేశాలు భావించడం, ఎదురు పడే దమ్ము లేక, అనాగరికంగా అమాయకులపై, ఉగ్రదాడులకు పాల్పడం చేతగానుతనం, అమాయక పౌరులపై కాల్పులు జరపడం నిస్సగగా, మతాల మద్ద చిచ్చులు పెట్టడం, పక్క దేశాలకు ఆనవాయితీగా మారిందని, తిండికి లేకున్నా పక్క దేశాలుఉరువలేని తనంతో అలజడులు సృష్టిస్తున్నారని, ఏ దేశాలైతే సంపూర్ణ హిందుత్వ భారతదేశంపై దాడులకు పాల్పడుతున్నారో, ఆ దేశాలన్నీ మట్టిలో కొట్టుకపోయే సమయం ఆసన్నమైనట్టుగా కనిపిస్తుందని వారు అన్నారు. అదేవిధంగా దక్షిణ కాశ్మీర్ రాష్ట్రంలో ప్రహల్గాగావ్ లో ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని, పసర చౌరస్తా 163 జాతీయ రహదారి పై కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, భారతీయులను రక్షి ంచు, ఉగ్రవాదులను శిక్షించు అనే నిదానంతో పసర చౌరస్తాలో భారీ ఎత్తున వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యుల వంద మందితో నిరసన తెలిపారు.

# ఏజెన్సీలో ఏకో టూరిజం పనులు

**తాడ్వాయి అభయారణ్యం లో ప్రారంభమైన పనులు ,**

**వైల్డ్ లేఫ్ రేంజి భవనం, ప్రహరిగోడ,గెస్టౌజుల వెనుక నుంచి నర్సింగా పురం గుట్టదాకరోడ్,రూ 4,50 కోట్లతో గెస్టౌజులు ఆదునీకరణ.**



**తాడ్వాయి, ప్రభాతవార్త (ఏప్రిల్ 22 )**

ఏకోటూరిజం లోభాగంగా తాడ్వాయి ఏకోటూరిజానికి కొత్తగా పనులు వచ్చాయి ఆ పనులు రూపు దిద్దు కుంటున్నాయి. ములుగుజిల్లాలోని తాడ్వాయి లో ఏకో టూరిజం పరంగా అనేకరకాల పనులు చేపడుతున్నారు. దీంతో పర్యాటకులకు ఎంతగానో దోహదపడ నున్నాయి. వనకుటీరాలను పట్టించు కునే అదికారులు లేకపోవడంతో వనకుటీరాలు శిధిలావస్థకు వచ్చి కూలుతున్నాయి, ఇప్పుడు కొత్తగా వచ్చిన రేంజర్ ఎఫ్ డి ఓ రమేష్ ఆధ్వర్యంలో ఏకోటూరిజం పనులు ప్రారంభించారు.. తాడ్వాయిలోని గెస్టౌజూల వెనుక రోడ్డు,పనులు చేస్తున్నారు. ఇక్కడినుంచి నర్సింగకపురం దగ్గర బోడగుట్ట దాక రోడ్ 16 కిలోమిటర్లు నిర్మిస్తున్నారనీ రేంజర్ తెలిపారు. ఈరోడ్డుకు చెక్ ట్యామ్ లు ఎనిమిది ప్రాంతాలలో లోవెల్ కాజూవేలు, పోర్లు మొత్తడిలు నిర్మేస్తున్నట్లు తెలిపారు పోర్లుమొత్తడీలు వాగుల్లో నీల్లు అక్కడక్కడ ఆగితె జంతువులు తాగి దాహం తీర్చు కుంటాయి. దేశ,విదేశాల నుంచివచ్చే వందలాది మంది పర్యటకులు అడవుల్లోని అందాలను తిలకించ వచ్చును.ఇందులో బాగంగానే దామెర వాయిలోని సూరగొండయ్య గుట్ట.పనులు చేపడతారని తెలిపారు. గుట్టలోకి పర్యాటకులు వెల్లెందుకు కాలిబాట ఉన్నందున, సి సిరోడ్ నిర్మిస్తారని తెలిపారు ఈపనులన్నీ డివిజనల్ అదికారి ఎఫ్ డి ఓ పర్యవేక్లనలొ చేస్తున్నారని తెలిపారు తెలంగాణా రాష్టంలొ ములుగుజిల్లాలొ ఏకైకంగా తాడ్వాయి అభయారణ్యం అభివృద్ధి పనులు చేపడు తున్నారన్నారు. రూ4.50 కోట్లతో గెస్టౌజుల ఆదునీకర!!అడవుల్లొ పర్యాటకుల కోసం చేపడుతున్న పనుల్లొ భాగంగా తాడ్వాయిలోని గెస్టౌజులను ఆదునీకరణ చేస్తున్నట్లు తెలిపారు. పర్యటకులను కనువిందు చేస్తాయి. హనీమూన్ వెల్లినట్లుగ ఉంటుంది హంగులు ఆర్బాటాలతొ వాటినిర్మాణాలు ఉంటాయి. సేద తీర్చుకునేందుకు వచ్చిన ప్రయణికులను మైమర పించేవిదంగా ఉంటాయి. ఎక్కడాలేని రూపకల్పనలు ఉంటాయి. ఆహల్లాద భరితంగా నిర్మిస్తారని తెలిపారు. అంతేకాకుండా హరితాహోటల్స్ చుట్టు ఆహల్లాద కరమైన వాతావరణం ఉండేటట్లు వాగు పశ్చికభయళ్ల ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈపనులన్నీ డివిజనల్ అదికారి ఎఫ్ డి ఓ పర్యవేక్షనలొ చేపట్టడం ఉంటుందని తెలిపారు.

# పేరుకే స్పెషలాఫీసర్లు భారం అంతా కార్యదర్శుల పైనే

**అభివృద్ధి పనులకు అప్పులు చేస్తున్న కార్యదర్శులు**

**ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి**





**ములుగు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** సర్పంచులు పదవి కాలం ముగియడంతో ఆయా గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియమించి నప్పటికీ పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతుంది. స్పెషల్ ఆఫీసర్ ఉన్నప్పటికీ ఆర్థిక భారాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఏ చిన్న పని చేయాలన్న ఆర్థికంగా నిధులు ఉండాల్సి ఉంటుంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు రాకపోవడంతో పనుల నిధుల భారం పంచాయతీ కార్యదర్శు లకు పడుతున్నది. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది జీతాలు మినహా అభివృద్ధి పనులకు నగదు ప్రభుత్వాల కేటాయించక పోవడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్నప్పటికీ గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోవడం ఒక దశలో వారిని నిలదీయడం చిదరించుకోవడం వంటి పనులు చేస్తుండడంతో కార్యదర్శులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నిధులు లేని పరిస్థితుల్లో పనులు చేపట్టేందుకు పంచాయతీ కార్యదర్శులు డబ్బులు అప్పులు చేస్తూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇప్పటికే రెండు నుండి మూడు లక్షల వరకు అప్పులు చేసినట్లు కొంతమంది కార్యదర్శులు పేర్కొంటున్నారు. స్పెషల్ ఆఫీసర్లు అలంకారప్రాయంగా ఉంటూ ఉండడం ఆర్థిక భారాన్ని మోయకపోవడంతో భారం అంతా పంచాయతీ కార్యదర్శులు పైనే పడుతుంది. ములుగు జిల్లాలో ఉన్న సుమారు 170 మంది పంచాయతీ కార్యదర్శుల పైన ఆర్థిక భారం పడుతుండడంతో వారు మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు కేటాయించాల్సిన వాటాలు వారి అకౌంట్లో జమచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:**



జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ జిల్లా స్థాయి జరిగిన ఎంపికలలో ములుగు జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు జ్.రాధిక, పి. సాయి కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కోచ్ పర్వతాల కుమార స్వామి తెలిపారు ఈ క్రీడాకారులు ఈనెల 29 నుండి 30 అదిలాబాద్ జిల్లాలోని మందమర్రి సింగరేణి క్రీడా మైదానంలో జరగబోయే సీనియర్ మహిళల రాష్ట్రస్థాయి పోటీలో ఉమ్మడి వరంగల్ టీం తరుపున పాల్గొనడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి తులా రవి మరియు,శ్రీనివాస్లావణ్య కుమారి సతీష్ , శ్రీరామ్ లు అభినందించారు

# మేడారంలో క్యూలైన్ల పనులుకు మోక్షం!!

**ఎట్టకేలకు ప్రారంబించిన కాంట్రాక్టర్,**

**భక్తలు వర్షానికి తడవకుండా సౌకర్యం శాశ్వతంగా ఉండెందుకు నిర్మిస్తున్న పనులు.**

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 24** మేడారం వచ్చేభక్తులకు ఇకనుంచి



శాశ్వతంగా ఉండేయనులు చేస్తున్నారు. దేవదర్శనం చేసుకునేందుకు వచ్చిక్యూలైన్లలో నిలబడె భక్తులకు శాశ్వతపు పనులుచేస్తున్నారు గతంలో దేవతల దర్శనం కోసం క్యూలైన్లలొ వర్షంలో తడుస్తూ ఉండేది. ఇప్పుడు అలాంటి అవకాశం లేకుండా శాశ్వతంగా క్యూలైన్లపైన రేకులు వేస్తున్నారు. లక్షలాది మంది భక్తులు తడవకుండా పనులు చేపడు తున్నారు పంచాయతీరాజ్ శాఖ ద్వార ఈపనులు చేస్తున్నట్లు ఈ ఈ అజయ్ కుమార్ ,డి ఈ ధర్మేందర్ తెలిపారు. పనులు రెండురోజుల కిందప్రారంభం అయినట్లు తెలిపారు. ప్రతీరోజు భక్తులు పదులసంఖ్యాలో వస్తున్నారని తెలిపారు ఆదివారం భక్తుల రద్దీభాగా ఉంటుంది, ఆరోజు పనులకు ఆటంకం ఉంటుంది. మళ్లీమిగతారోజులలో పనులు చేయడం ఉంటుంది. వర్షాకాలం రాకముందే ఈపనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుచేత పనులు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. పనులను ఎప్పటికప్పుడు సంబందిత శాఖ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు ఆదివారం పర్యవేక్షనకు వస్తున్నారు,

# కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ ల ధర్నా..

**ప్రభాత వార్తా సుబేదారి:** గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అంగన్వాడీల ఐక్యత వర్ధిల్లాలి మే నెల సెలవులు ఇవ్వాలి సిఐటియు జిందాబాద్ లేబర్ కోడ్లను రద్దు చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ ధర్నాలు అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ 45 డిగ్రీల ఉష్ణోగ్రత వలన ఎండ తీవ్రత, వేడి గాలులు దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు మరియు మినీ టీచర్స్ అందరికీ ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్న మాదిరిగానే మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని రమేశ్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లలో కన్నీస మంచినీటి, మరుగుదొడ్ల,కరెంటు, గాలి వెలుతురు లాంటి మోలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ అంగన్వాడి ఉద్యోగులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలి అని అన్నారు, కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్ కి నిధులను పెంచాలని రమేష్ డిమాండ్ చేశారు, అంగన్వాడీ లకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, టీచర్స్ కు 32 వేలు, ఆయాలకు 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాంపల్లి శోభారాణి కర్బ్బాజా, జమున, యం.అరుణ, ఆర్ సత్తెమ్మ, బానోతు తిరుమల, మమత, ప్రమీల, లక్ష్మి, ఆర్ సునీత, బి స్వరూప, లతోపాటు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు పాల్గొన్నారు



# నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**-యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టీఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. 87కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్‌గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ ఇట్టి జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, జెన్కో సీఈ శ్రీప్రకాశ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పరిశ్రమల జీఎం సిద్ధార్థ, క్రీడల అధికారి రఘు, ఆర్టీఓ సంధాని, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరిలో ఘనంగా 10వ వార్షికోత్సవ వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని మాంటిసోరి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంభం రజిని అధ్యక్షతన పాఠశాల 10వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. పిల్లల సాంస్కృతిక నృత్యాలు పలు రకాల సంప్రదాయ ఉత్తమ వేషధారణలో తల్లిదండ్రుల మెప్పు కోరుతూ వార్షికోత్సవం విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ నర్సంపేట మాంటిసోరి విద్యా బోధన గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ పాఠశాల చైర్మన్ పది సంవత్సరాలుగా బాధ్యతలు స్వీకరించి పదవ సంవత్సర వార్షికోత్సవం నిర్వహించడం ఆనందగా ఉందన్నారు. మా పాఠశాల యందు ఎన్నో ఉన్నత స్థాయిలకి ఎదిగిన ఆనాటి పిల్లలు ఇప్పటికీ మా పాఠశాలను సందర్శించడం మాకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, కార్యదీక్ష కలిగి ఉండి తాము అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎర్ర ఊర్మిళ కుంభం రజిని, పాపిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్లె దావఖానను పరిశీలించిన వైద్యాధికారి

దుగ్గొండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట పల్లె దావఖానను గురువారం దుగ్గొండి ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవికాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందే విధంగా చేయాలన్నారు. ఎండా కాలంలో బయటికి వెళ్లే ముందు తలకు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. తెల్లటి దుస్తులు ధరించాలన్నారు. వ్యవసాయ పనులు ఉదయం పూట ముగించుకొని ఇంటికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.పృథ్వీరాజ్, హెచ్ఈవో సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ ఫాణిక్య, ఏఎన్ఎం బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



భవిష్యత్‌లో విద్యార్థినిలు ఉన్నతస్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన కొడకండ్ల టీజీఆర్ఎస్ జేసీ విద్యార్థినులను గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించారు. భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి విజయానికి తోడ్పాటునందించిన కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.అదే విధంగా ఈ ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం విద్యార్థినులను, కళాశాల ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ అభినందించి, ప్రవేశ పరీక్షల్లో విద్యార్థినులకు కావాల్సిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటకుల మృతి బాధాకరం

**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు**

**కాటారంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహణ..**

కాటారం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



ఉగ్రవాదుల దాడిలో పర్యాటకులు అనేకమంది మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో తీవ్రవాదుల దాడిలో అసువులు బాసిన యాత్రికులకు కన్నీటి నివాళి అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం వైఫల్యంగానే పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్మూకాశ్మీరు పై విరుచుకుపడి అమాయకులైన యాత్రికులను కాల్చి చంపడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో అమరులైన పౌరులకు నివాళులు అర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో తెలంగాణ వాసి, ఐబీ అధికారిమనీష్ రంజన్ మరియు మృతి చెందిన 28 మంది పట్ల శ్రీను బాబు విచారం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరిరమేష్, అయిత శకుంతల, మల్హర్ మాజీ జడ్పిటీసి కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజక వర్గ అధ్యక్షులు చీమల సందీప్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలోని ఘనపూర్ నియోజక వర్గంలోని తిమ్మంపేట గ్రామ పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, కొనుగోళ్ల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల పూర్తి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, డీవీహెచ్ఓ రాధా కిషన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**వృధా నీటిని ఇంకుడు గుంతలకి మళ్ళించాలి.**

**ఉప్పరపల్లిలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం**

**డిఆర్డిపిసెర్ప్ ఇల్లంద కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 24 ప్రభాత వార్త:*

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, చెత్తాచెదారమును క్రమ పద్ధతిలో పాటించేలా ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి మహిళా స్వయం సహాయక



బృందాల సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సెర్ప్ డిఆర్డిఏ ఇల్లంద కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు గురువారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో డిఆర్డిఏ గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కౌసల్య దేవి ఆదేశానుసారం శ్రీ మణికంఠ కాకతీయ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ దివాస్ (జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలు అందరితో కలిసి ఆయన స్వచ్ఛ శపథం ప్రతిజ్ఞను చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వృధా నీటిని ఇంకుడు గుంతలకు మళ్లించి భూగర్భ జల నిధిని పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేయాలన్నారు. మహిళా భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి చెంది భారతదేశం సుభిక్షంగా వర్ధిల్లుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సహజ, ఆశ వర్కర్లు వివో అధ్యక్ష కార్యదర్శులు కట్ట రజిత భవాని అనిత యాకలక్ష్మి ౹ వివో ఏలు రోజా మమత 30 స్వయం సహాయక బృందాల మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా ఆధ్వర్యం లో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2025

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**1 మే నుండి 31 వరకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ**

**బాడ్మింటన్ జూడో క్యారమ్స్ చెస్ టేబుల్ టెన్నిస్ యోగ క్రీడాంశాల్లో శిక్షణ**

**ఈ నెల 2528 లోగా దరఖాస్తు చేసుకోండి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యం లో ఇండోర్ స్టేడియం లో వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2025 ను నిర్వహిస్తున్నట్లు బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, యందు 1 మే నుండి 31 వరకు బాడ్మింటన్ జూడో క్యారమ్స్ చెస్ టేబుల్ టెన్నిస్ యోగ వంటి 6 క్రీడాంశాల్లో పిల్లలకు ఉచితం గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రస్తుతం 4 10వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు ఫారమ్‌తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ జతచేసి ఈ నెల 28 వ తేదీ సాయంత్రం 5 గం.లోగా జీ డబ్ల్యూ ఏం సి ఇండోర్ స్టేడియం లో అందజేయాలని వార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు 2025 ముగిసిన అనంతరం విజేతలందరికీ మెడల్స్/సర్టిఫికెట్లు ప్రధానం చేయడం తో పాటు క్రీడల్లో పాల్గొనే వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు అందజేస్తామనివార్షిక స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు 2025 వివిధ క్రీడలు !! గేమ్‌లలో ఉత్తమ అర్హత కలిగిన కోచ్‌లు/సీనియర్ ప్లేయర్స్ మరియు అసోసియేషన్ సభ్యులచే నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని బల్దియా పరిధి లోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 9701999688, 9652482644, 8978012072 నెంబర్ లలో సంప్రదించాలని కమిషనర్ కోరారు.

## గణితశాస్త్ర విభాగంలో యాకూబ్‌పాషాకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర విభాగ పరిశోధకుడు మహమ్మద్ యాకూబ్ పాషాకు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్యకట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ యాకూబ్‌పాషా "ఏ స్టడీ ఆన్ విలయబిలిటీ ఆఫ్ షాఫ్ట్స్ ఇన్ మిషన్స్" అనే అంశంపై ఆచార్యకి సుమతి ఉమామహేశ్వరి పర్యవేక్షణను పరిశోధనను పూర్తి చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ యాకుబ్ పాషా ప్రస్తుతం న్యూ సైన్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గణిత విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. డాక్టర్ యాకూబ్‌పాషాను అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

## డాగ్ షెడ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మేయర్**

**అదనపు డాగ్ షెడ్ నిర్మాణ పనుల పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

అదనపు డాగ్ షెడ్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని చింతగట్టు ప్రాంతంలో జీ డబ్ల్యూ ఏం సి నిర్వహిస్తున్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏ బి సి)అదనపు డాగ్ షెడ్ కేంద్రాన్ని మేయర్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, వేగవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాగ్ షెడ్ ఆవరణను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిరోజు 20 కుక్కలకు శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని, దినికితోడుగా నిర్మిస్తున్న అదనపు డాగ్ షెడ్ యందు సివిల్ పనులు పూర్తయినందున ఆపరేషన్ థియేటర్ ను పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకు వస్తె మరో 20 కుక్కలకు అదనం గా ఆపరేషన్ లు నిర్వహించడం సాధ్యం అవుతుందని అన్నారు. దీని ద్వారా వేసవి కాలం నేపథ్యంలో కుక్కలలో ఉద్రిక్తతలను నివారించవచ్చునని తెలిపారు. డాగ్ షెడ్ ఇన్ లెట్ ఔట్ లెట్ డ్రైన్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, డాగ్ షెడ్ ఆవరణలో సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్ ను తయారు చేసుకుని షెడ్ అవసరాలకు వినియోగించు కోవాలని, అంతేకాకుండా గ్రీనరీ ఏర్పాటు తో చేయడం మామిడి మొక్కలను నాటాలని తెలిపారు.వేసవి తాపాన్ని దృష్టి లో ఉంచుకొని కుక్క ల కోసం నగరవ్యాప్తంగా ఉన్న పార్కులు, కుక్కల అధిక సంచార ప్రాంతాల్లో సుమారుగా 300 నీటి తొట్టిలను ఏర్పాటు చేసేలా చూడాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి వెటర్నరీ డాక్టర్ డా.గోపాల్ రావు ఈ ఈ సంతోష్ బాబు డి ఈ రవి కిరణ్ ఏ ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.






## అర్చక జేఏసీ డైరీ ఆవిష్కరణ

*భీమదేవరపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అర్చక జేఏసీ నాయకులు డైరీ ఆవిష్కరించారు. గురువారం రోజున తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్దిగాంచిన కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో అర్చక జేఏసీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరించి అనంతరం అర్చక జేఏసీ నాయకులు మాట్లాడుతూ అర్చక ఉద్యోగుల సమస్యలపై జరగబోయే సమావేశంలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కే రాజయ్య ముఖ్య అర్చకులు ఎం రాంబాబు శ్రీకాంత్ శర్మ అర్చకులు వినయ్ శర్మ శివకుమార్ శరత్ చంద్ర సందీప్ శ్రవణ్ రవి శర్మ తదితరులు పాల్గొన్నారు

## హిందువులపై దాడి పిరికిపంద చర్య: బిజెపి

*భీమదేవరపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*



కాశ్మీర్ లోని పాల్గామాలో హిందువులపై తీవ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ అన్నారు. గురువారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాశ్మీర్లో మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు చేయడంతో స్థానిక ప్రజలు ఆర్థికంగా బలబడడంతో ఓర్వలేక హిందువులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లామిక్ తీవ్రవాదులు దాడి ఖండిస్తున్నామని అన్నారు. వచ్చే నెలలో జరిగే అమర్నాథ్ తీర్థయాత్ర ను అడ్డుకునే అందుకే హిందువులపై తీవ్రవాదులు దాడి చేశారని తెలిపారు. దాడిలో మృతి చెందిన హిందువులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశంలో తీవ్రవాదుల వల్ల హిందువులపై జరిగే దాడులను ఎదుర్కొనేందుకు కులమత భేదం లేకుండా ఒక్కటై ఎదుర్కోవాలని అన్నారు. హిందువులపై దాడి చేయాలంటే తీవ్రవాదులకు వణుకు పుట్టాలని అన్నారు

## సివిల్స్ పరీక్షల్లో జయకేతనం ఎగరవేసిన వరంగల్ ఆణిముత్యం సాయి శివాని

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

సివిల్స్ లో సత్తా చాటిన మన తెలుగు తేజం వరంగల్ జిల్లా శివనగర్ ప్రాంతానికి చెందిన ఇట్టబోయిన సాయి శివాని ఆల్ ఇండియా 11వ ర్యాంక్ సాధించిన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సాయి శివానిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లితండ్రుల ప్రోత్సాహంతో పాటు అలుపెరుగని దీక్ష పట్టుదలతో మీరు సాధించిన ఈ అసాధరణ విజయం ఎంతోమంది యువతీ యువకులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో అత్యున్నత సర్వీసులో పేద ప్రజల కోసం పనిచేసి దేశానికి మంచిపేరు తీసుకురావాలని, రాజకీయ నాయకులు ఐదేళ్లే పదవిలో ఉంటారని కానీ మీరు ఎక్కువకాలం సేవచేసే అవకాశం ఉంటుందని, మీరు ఎంతోమంది యువతీ యువకులకు స్ఫూర్తి. అన్ని రంగాల్లో మనవారు ఇలాగే ఎదగాలని మనసూర్తిగా ఆకాంక్షి ంచారు.



జనగామ వార్త



# భూ భారతి-ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుంది

**-ఎమ్మెల్యే కడియంశ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నూతన భూ భారతి ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని జాఫర్గఢ్ మండలకేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి-ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్యరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్రజలు అడిగిన పలు సమస్యలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పటిష్టమైన చట్టాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిందని తెలిపారు.



ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, సాదాబైనామా దరఖాస్తులు కూడా పరిష్కారమవుతాయని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలు, ఆబాది, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

**-భూ భారతిచట్టం జిల్లామొత్తం అమల్లోకి వస్తుంది..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో అప్పీల్ చేయడానికి అవకాశం లేదని, సివిల్ కోర్టుకు వెళ్లాలని, ఈ భూ భారతి చట్టంలో తహసీల్దార్ నుంచి ఆర్డీఓ, ఆర్డీఓ నుంచి కలెక్టర్, కలెక్టర్ నుంచి ల్యాండ్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. ఈ నెల 29వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా భూ భారతి అవగాహన సదస్సులను పూర్తిచేసుకుంటామని, మే 1వ తేదీన జిల్లాలోని ఒక మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించుకుంటామని, జూన్ మొదటి వారంలో ఈ భూ భారతి చట్టం జిల్లా మొత్తం అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుంచి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్టుల చర్యలను ఖండిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

*జనగామ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన హంసాత్మక సంఘటనకు నిరసనగా జనగామ బార్ అసోసియేషన్ ఆధ్యక్షుడు దండెబోయిన హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జనగామ జిల్లా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని టెర్రరిస్టు చర్యలను ఖండిస్తూ తమ విధులను బహిష్కరించి, నల్ల బ్యాడ్జీలు ధరించి జనగాను పట్టణంలో బైక్ ర్యాలి నిర్వహించి తను నిరసనను తెలియచేశారు. ఈ సందర్భంగా జనగాను చౌరస్తాలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్ యాదవ్ మూాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు తరువాత కాశ్మీర్‌లో శాంతి వాతావరణం ఏర్పడి, శాంతి భద్రతలలో అభివృద్ధి పథంలో ఉన్న రాష్ట్రంలో అలజడి రేపడానికి, మతం ఆధారంగా కేవలం హిందూవులు అనే కారణం చేత మతోన్మాద టెర్రరిస్టులు హిందువులను టార్గెట్‌గా చేసి కాల్చి చంపడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఇలాంటి మతోన్మాదశక్తుల ఆటలను కట్టించడానికి భారత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు హరిప్రసాద్‌రావు, సుదీరంజన్, రాంగోపాల్, శ్రీరాం శ్రీనివాస్, ఇరిగి అశోక్, రామకృష్ణ, సునిత రాణే, ఉపేందర్ యాదవ్, చందు యాడవ్ గాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ మృతి

*నర్మెట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



నర్మెట మాజీ సర్పంచ్ మాజీ జడ్పిటిసి గాదె మోహన్ రెడ్డి (75) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. గుంటూరుపల్లికి చెందిన ఆయన 1988 నుండి 95వరకు నర్మెట సర్పంచ్‌గా 2004లో ఉప ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలితో చురుకైన పాత్ర పోషించిన ఆయన నేటికి రాజకీయాల్లో కొనసాగుతూ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి వెన్నంటే ఉంటూ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. గతనెల రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన గురువారం స్వగ్రామంలో మృతి చెందారు. ఆయన మృతిపట్ల పలువురు మండల జిల్లా నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా పంచాయతీరాజ్ డే

*నర్మెట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



నర్మెట గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో నేషనల్ పంచాయతీ రాజ్ డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కందకట్ల శ్రీధర్ మాట్లాడుతూ మరుగుదొడ్లను వినియోగించాలని, ఆరుబయట మలవిసర్జన చేయరాదని తెలిపారు. రోడ్లపై గాని మురుగు కాలువల్లో గాని చెత్త చెదారం వేయరాదని, ఇంటింటా మొక్కలు పెంచాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అనంతరం పారిశుధ్యంపై ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ చిర్ర వెంకటరెడ్డి, ఏఎన్ఎం2 గాదర కర్ణ, ఆశలు చంద్రకళ, శ్యామల, మంగ, శ్వేత, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు-బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

*తరిగొప్పుల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



ఐదేళ్ల లోపు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ రమాదేవి అన్నారు. ఈనెల8 నుంచి 22వ తేదీ వరకు చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమం ముగిసిన సందర్భంగా గురువారం మండలంలోని రైతు వేదిక భవనంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ అధ్యక్షతన పోషణపక్షం ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ మహిపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ చిన్నారుల పోషకాహార లోపాన్ని అధిగమించడం గర్భిణీలు బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా సమాజ శ్రేయస్సుకు దోహదపడాలనే ఉద్దేశంతో ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం బాలింతలకు సామూహిక శ్రీమంతాలు జరిపారు, ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రతిభ పిల్లలకు కనపరిచిన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మాలతి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం వసంత, డాక్టర్ ఉదయ్, మహిళా శక్తి ఆఫీసర్ శారద అంగన్వాడీ టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన పిసిసి సభ్యులు

*నెక్కొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*

మండలంలోని రామన్నకుంటతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోతు హచ్చునాయక్ మంగమ్మ దంపతుల కుమార్తె వనిత-సురేష్ వివాహానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మెట్టు నరసింహారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, రామన్నకుంటతండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు నరేష్, రాజు, వీరన్న, పూల్య తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గామ్ ఉగ్రదాడికి నిరసన

*తరిగొప్పుల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:*



కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ మండలకేంద్రంలో గ్రామస్తులు మృతులకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు విదేశీయులు ఇద్దరు స్థానికులు సహ దాదాపు 27మంది మృతి చెందారని, గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని, ఇలాంటి ఉగ్రవాద చర్యలను కూకటి వేళ్లతో అణిచివేయాలని హిందూ సంఘాలు నిరసన చేపట్టాయి. ఉగ్రదాడిలో మరణించిన 27మంది భారతీయుల ఆత్మశాంతి కలగాలంటే ఉగ్రవాదులకు మద్దతిస్తున్న దేశానికి గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు హిందూ సంఘాలు యువజన నాయకులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## మేకల దొంగలించిన వ్యక్తి అరెస్టు

**-కోర్టుకు తరళింపు**

*నల్లబెల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*




మేకల దొంగతనానికి పాల్పడిన వ్యక్తని గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరళించినట్లు స్థానిక ఎస్ఐ బి.గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణ సమీపంలో గల గట్కేసర్ ప్రాంతానికి చెందిన కొత్తకొండ వికాస్‌కుమార్ ఆలియాస్ వికాస్‌తో పాటు వరంగల్ కొత్తవాడ ప్రాంతానికి చెందిన బమ్మ తిరుపతి అనే వ్యక్తులు ఇద్దరు జయశంకర్ జిల్లా రేగొండ మండలం నిజాంపల్లి గ్రామంతో పాటు నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో నాలుగు మేకలను దొంగలించి గుర్తు తెలియని వ్యక్తికి విక్రయించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 23 బుదవారం రోజు నల్లబెల్లి క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా ఈ ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా పారిపోతుండగా పోలీసులు వెంబడించి వికాస్ కుమార్‌ను పట్టుకొని పంచల సాక్షిగా మేకలు దొంగలించినట్లు పేర్కొనడంతో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరళించినట్లు ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు. మరో నింధితుడు బమ్మ తిరుపతి ఫరారిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. నిందితున్ని పట్టుకున్న క్రమంలో సిబ్బంది కానిస్టేబుల్ వేణు, శ్రావణ్‌లు చాకచక్యంగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

# పహల్గామ్ దాడిపై కోర్టులో నల్లబ్యాడ్జీలతో నిరసన

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యటకులపై దాడి చేసి చంపిప ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా దాడిలో చనిపోయిన వారికి సంతాపసూచకంగా గురువారం నర్సంపేట కోర్టులో నల్ల బ్యాడ్జీలను ధరించి కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటూరి రవి, మాజీ అధ్యక్షులు షేక్ రహీముద్దిన్, పుట్టపాక రవి, కోశాధికారి దాస్యం రంగనాథస్వామి, ఈసి మెంబర్ బొడ్డుపెల్లి అజయ్, న్యాయవాదులు, గూళ్ల ప్రభకర్, సిలువేరు కిరణ్‌కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్‌కుమార్, పొగుగోటి అజయ్, స్రవంతి, మంచిక రమేష్, న్యాయవాదులు, క్లర్క్స్ అధ్యక్షుడు దుడేల సాంబయ్య తదితరులు ఉన్నారు.



-వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....: పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి




నర్సంపేట ఐఎంఏ జనవిజ్ఞాన వేదిక సోషల్ థింకర్స్ ఫోరం, వరంగల్ రోడ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి మరణించిన వారికి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నర్సంపేట అధ్యక్షుడు వీఎం జయుడు, నర్సంపేట మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వైద్యులు, రవికృష్ణ, రాజేష్, మనోజ్‌లాల్, మోహన్, రాంచందర్, జన విజ్ఞాన వేదిక, సభ్యులు ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్, కూతురు వీరారెడ్డి, పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్, జగన్, వీరభద్రరావు, సుధాకర్, భాస్కర్, ఒలిగే నర్సింగరావు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆపదలో ఉన్న వారికి సఖి కేంద్రం తోడ్పాటు

చెన్నారావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త




ఆపదలో ఉన్నవారి కోసం సఖి కేంద్రం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ శోభారాణి అన్నారు. ఈ మేరకు సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో సఖి కేంద్రం అందించే సేవలు, మహిళల హక్కులు చట్టాలపై మండలంలోని ఖాదర్‌పేట, జల్లి గ్రామాల్లో బుధవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్దులు, మహిళలు, శిశువులు, దివ్యాంగులకు తోడుగా ఉండి సలహాలు సూచనలు అందిస్తామన్నారు. అత్యవసర సమయంలో 181 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. బాల్యవివాహాలు, మహిళల వేదింపులు, గృహహింస, సాంఘీక దురాచారాల వంటిపైన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్ తిరుమల, సిబ్బంది సరిత, సుష్మ, సీసీ మంజుల, వీవోఏ పర్వీనా తదితరులు పాల్గొన్నారు.

## దంపతులకు నాయకుల ఆశీర్వాదం

చెన్నారావుపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో నూతన దంపతులను బిఆర్ఎస్ నాయకులు గురువారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన నాగోతు ప్రసన్నకుమారి దాసయ్య దంపతుల కుమారుడు హరీష్ వివాహ వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు కొండవీటి ప్రదీప్‌కుమార్, నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట రెడ్డిమాస్ కిషోర్, సుందర్‌రాజు, పుట్టి సుందర్‌రాజు, నాగోతు బాలస్వామి తదితరులు ఉన్నారు.

## అంగడి సెంటర్‌లో పొగాకు ఉత్పత్తుల ఆటో పట్టివేత

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని అంగడి సెంటర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా పొగాకు ఉత్పత్తులను అక్రమంగా కలిగి ఉన్న ఆటోను పట్టుకున్నట్లు స్థానిక సిఐ రమణమూర్తి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు అంగడి సెంటర్‌లో ఓ ఆటోలో ఉన్న వ్యక్తిని తనిఖీ చేయగా అందులో రూ.లక్ష15వేల విలువ చేసే పొగాకు ఉత్పత్తులను గుర్తించామన్నారు. నిందితుడు ఎండి.జాకీర్ పట్టణ శివారు కమలాపురం గ్రామానికి చెందిన వాడని కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లా పూలమ్మకు నాయకుల నివాళి

నెక్కొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణ మాజీ సర్పంచ్ చల్లా కేశవరెడ్డి మాతృమూర్తి చల్లా పూలమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మెట్టు నర్సింహారెడ్డి, ఇండ్ల రవి, చల్లా నందకిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో మౌళికసౌకర్యాలను ఏర్పాటు చేయాలని దళితర్నత ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పి జాతీయ ప్రతినిధి కళ్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం నర్సంపేట రాజేష్‌కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట టౌన్ అంబేద్కర్ నగర్ కరెంటు ఏర్పాటు చేయాలని ఇంటి నెంబర్లు, ఇవ్వాలని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని, నీళ్ల సౌకర్యం కల్పించాలని, ప్రతి గుడిసె వాసులకి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అంబేద్కర్‌నగర్ గరబీ బస్తీకి అన్ని రకాలుగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాకోబు, బాబు, సుధాకర్, రవళి, లావణ్య, కవిత, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త




కార్మిక వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. గురువారం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు ఏఐటియూసి సివిల్ సప్లే హమాలీ కార్మికుల నర్సంపేట మండల అధ్యక్షులు ఓదెల కనుక మల్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మునీశ్వర్ మాట్లాడుతూ మే 1 రోజున మేడే సందర్భంగా ప్రతి కార్మికుడు ఎర్ర చొక్క ధరించి కార్మిక హక్కుల సాధనకై పోరాడుతూ పక్కకు ఆవిష్కరణ చేస్తూ ర్యాలీ పాల్గొని మేడే ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, ముసుకు కుమార్, అనిల్‌కుమార్, రమేష్, భోజలక్ష్మయ్య, వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను వేగవంతం చేయాలి

దుగ్గొండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు వేగవంతం చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు నాణ్యత ప్రమాణాలు చేపట్టి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏకు మార్చాలి

**-డా.గుండాల మదన్‌కుమార్**

నల్లబెల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సామాజికంగా వెనుకబడిన ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకతీయ యూనివర్సిటి పాలకమండలి మాజీ సభ్యులు డా.గుండాల మదన్‌కుమార్ అన్నారు. ముదిరాజ్ హక్కుల సాధనకై తెలంగాణ ముదిరాజ్ సమాజ్ బృందం దారం యువరాజు ముదిరాజ్ బృందం సమ్మక్క- సారక్క గద్దల నుండి మహాపాదయాత్ర చేస్తూ నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకున్నారు. వీరికి నల్లబెల్లి మండల ముదిరాజ్ మహాసభ నాయకులు దామ సాంబయ్య, గ్రామ అధ్యక్షులు పాండవుల రాంబాబు నాయకత్వంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుండాల



మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ముదిరాజులకు దక్కాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందకుండా పోతున్నాయని, ముదిరాజ్ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని దీనికి కారణం గత పాలకులు ముదిరాజులను మోసం చేస్తూ వస్తున్నారని 2009లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన జీవో నెంబర్ 15 అమలు చేయడానికి సుప్రీం కోర్టు ఆర్డర్ ఇచ్చిన కేసిఆర్ ప్రభుత్వం అమలు చేయలేక మోసం చేస్తుందని అందుకు ఫలితం కేసిఆర్ అనుభవిస్తున్నారని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా జీవో నెంబర్ 15 ప్రకారం సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం ముదిరాజులను బీసీ డీ నుండి ఏకు మారుస్తామని వాగ్దానం చేశారు. మీరిచ్చిన వాగ్ధానాన్ని అమలు చేయని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పట్టబోతుందని హెచ్చరించారు. బయ్య జంపయ్య, బయ్య వెంకటేష్, డా.నర్సింగం, బయ్య కుమార్, జక్కుల మహేందర్, యువ నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలి

**గ్రామ, మండల, జిల్లా స్థాయి**

**పర్యవేక్షణ కమిటీల ఏర్పాటు**

**జాబ్ మేళాకు 15 వేల మంది హాజరు**

**పలు శాఖల అధికారులతో ఎంఎల్ఏ గండ్ర**

*భూపాలపల్లి, ఎప్రిల్24, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 27న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం పట్టణంలోని పుష్ప గ్రాండ్ కన్వేషన్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జాబ్ మేళాకు నియోజక వర్గంలోని పలు గ్రామాల నుండి సుమారు 15 వేల మంది నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు 7624 మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకోవటం జరిగిందని, గ్రామాల నుండి జిల్లా కేంద్రం వరకు చేరుకోవటానికి



రవాణా సౌకర్యం, త్రాగునీరు, మజ్జీగ, అల్పాహారం తదితర ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పుష్ప గ్రాండ్‌లో మంచినీటిని ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించే మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తమ ఇంటి కార్యక్రమంగా భావించి రావాలని కోరారు. అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైతే అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. కొంత మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారి కోసం అదే రోజు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. అందుకు కంపనీల వారిగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లేక్సీలను ఏర్పాటు చేసుకోవాలని, టాస్క్ కంపనీ ప్రతినిధులు ఒక రోజు ముందుగా హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్‌కో అధికారులు వారికి వసతితో పాటు భోజన వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా గ్రామ స్థాయిలో పంచాయతి కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఆర్ఓ, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు కన్వీనర్‌గా ఉంటారన్నారు. సమిష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ జాబ్ మేళాను విజయవంతం చేయటం కోసం పని చేయాలని అధికారులను ఎంఎల్ఏ కోరారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, డీఎస్పీ సంపత్‌రావు, జిల్లా రవాణ అధికారి సందాని, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఎన్నికల్లో గెలుపొందిన మిత్రునికి సన్మానం

*భూపాలపల్లి, ఎప్రిల్24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జాయింట్ సెక్రటరీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సంఘం రవీందర్‌ను బాల్య మిత్రులు మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానం చేశారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రవీందర్‌కు శాలువా కప్పిన బాల్య మిత్రులు మోతే రాజు, చిన్నాల ప్రవీణ్, కొత్తూరి రవీందర్, శనగల మహేష్, బొడ్డుపల్లి కుమారస్వామి తదితరులు అభినందనలు తెలిపారు.

## ధరఖాస్తులను అందజేయాలి

*భూపాలపల్లి, ఎప్రిల్24, ప్రభాతవార్త*

రాజీవ్ యువ వికాసం స్కీం 2025 పథకం కోసం ధరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు ఆన్‌లైన్ చేసిన ధరఖాస్తులను భూపాలపల్లి మున్సిపాలిటిలో అందజేయాలని కమీషనర్ బిర్రు శ్రీనివాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు భూపాలపల్లిలో 2625 మంది ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోగా 2368 మంది ఆన్‌లైన్ హార్డ్‌కాపీలను అందజేయటం జరిగిందన్నారు. మిగిలిన వారంతా మున్సిపాలిటిలోని రూం నెంబర్ 12లో ఆన్‌లైన్ చేసిన ధరఖాస్తులను సమర్పించాలని కోరారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి మాజీ సర్పంచి విరాళం

**రూ లక్ష చెక్కు అందజేత**

**కృతజ్ఞతలు తెలిపిన మత్స్యశాఖ కమిటీ.**

*చిట్యాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



మండలంలోని నవాబుపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయ అభివృ ద్ధి కోసం రూ లక్ష విరాళాన్ని అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అర్చకుడు రఘునందన్ మాజీ సర్పంచ్ దంపతులను ఆశీర్వదించారు . మత్స్య శాఖ అధ్యక్షుడు సాద రాజేష్, డైరెక్టర్లు, కుల పెద్దలు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:*



కాశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పులకు నిరసనగా జయశంకర్ వాకర్స్ అసోసియేషన్ భూపాలపల్లి ఆధ్వర్యంలో గురువారం రాత్రి కోవత్తుల ర్యాలీ చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పాకిస్తానీ ఉగ్రవాదులను దేశం నుండి తరిమికొట్టాలని పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని మాట్లాడారు. అసోసియేషన్ సభ్యులు బిల్లా రాజిరెడ్డి, మూర్తి, కొమురవెల్లి రాజయ్య, సంపత్, తిరుపతి గౌడ్,గోవర్ధన్, శివ నారాయణ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాషాక్ కు గురై ఎద్దు మృతి

**ప్రమాదకరంగా కంచలేని II కెవి ట్రాన్స్ఫార్మర్**

*రేగొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దంపల్లిలో గురువారం చోటుచేసుకుంది. పెద్దంపల్లి గ్రామానికి చెందిన పసుల శంకరయ్య తోట వద్దకు ఎడ్ల బండిని తోలుకొని వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఎడ్లను చేనులో వదిలే వ్యవసాయ పనులు చేసుకుంటుండగా కాలువ కట్టకు ఉన్న 11 కేవి ట్రాన్స్ఫార్మర్ వద్దకు ఎద్దు వెళ్ళింది. ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో విద్యుత్ వైర్లు తాకి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల విలువ గల ఎద్దు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కిందికి ఉన్న కంచలేని 11 కెవి ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు చేసి పైకి అమర్చాలని పలుమార్లు రైతులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మృతి చెందిన ఎద్దుకు నష్టపరిహారం చెల్లించి రైతుకు న్యాయం చేయాలని, కిందికి ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు చేసి పైకి అమర్చాలని, చుట్టూ కంచ వేయాలని రైతులు కోరుతున్నారు.

## కేటీకే 6వ గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కీర్తికి ఆరవ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6వ గనిలో సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్ కు సమస్యలను గురించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా మాన్ రైడింగ్ను పొడిగించాలని పని స్థలాల్లో గాలి నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు బుచ్చయ్య, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ లు షేక్ హుస్సేన్, బొడ్డు అశోక్, ఫిట్ సెక్రటరీ చిరుత లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు

*భూపాలపల్లి, ఎప్రిల్24, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల, సింగరేణి సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఈనెల 28 నుండి నిర్వహించటం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి, హెచ్ఎం ఝాన్సిరాణి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 6,7,8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశంను కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ ఆధార్‌కార్డు జిరాక్స్‌తో సింగరేణి పాఠశాలకు హాజరు కావాలని కోరారు.

## సివిల్స్ రాంకర్‌ను సన్మానించిన సింగరేణి జీఎం

*భూపాలపల్లి, ఎప్రిల్24, ప్రభాతవార్త*



సివిల్స్‌లో 855 ర్యాంకు సాధించిన సింగరేణి కార్మికుని కుమారుడును భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. సింగరేణి కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా వర్క్‌షాపులో ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్న బానోతు హేమానాయక్ కుమారుడు జితేంద్రనాయక్ సివిల్స్‌లో 855 ర్యాంకు సాధించగా శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ నేను కూడా రైతు కుటుంబం నుండి వచ్చానని, సివిల్స్ సాధించిన జితేంద్రనాయక్ తండ్రీ సైతం రైతు కుటుంబం రావటం అతనిని ప్రోత్సహించటం వలన ఈ ర్యాంకు సాధించారని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న హేమానాయక్ అతని కుమారుడు సివిల్స్ సాధించుటకు ఎంతో ప్రోత్సహించినందు వలన ర్యాంకు సాధించారని అభిప్రాయపడ్డారు. సింగరేణి సీఎండీ బలరాంనాయక్ ఐఆర్ఎస్ చదివి సింగరేణి సంస్థను అత్యున్నత స్థానంలో ఉంచారని అన్నారు. ఈ సందర్భంగా సివిల్స్ రాంకర్ జితేంద్రనాయక్ మాట్లాడుతూ తన తండ్రీ సింగరేణిలో పనిచేయటం గర్వంగా ఉందని, సంస్థ సీఎండీ బలరాంను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగానని అన్నారు. ఆయన స్ఫూర్తితో రోజుకు 9 నుండి 10 గంటలు చదవటం వలన ఈ ర్యాంకు రావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటుజిఎం ఎం పోషమల్లు, ఏజంట్ వెంకటరమణ, ఇంజనీర్ అరుణ్‌ప్రసాద్, పర్సనల్ మేనేజర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మట్టితోలకాలకు పాల్పడ్డ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

**-బిజెపి మండల**

**అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**

*బయ్యారం,ఏప్రిల్24,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలో గత కొన్ని రోజులుగా సొలెంవారి కుంటలో మట్టితోలకాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సొలెంవారి కుంటను పరిశీలించి తహాశీల్దారు విజయకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమంది విలేఖరుల ముసుగులో మట్టి, ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారన్నారు. ఈ అక్రమ వ్యాపారాలకు విలేఖరులు కార్డు అడ్డుపెట్టుకొని అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపించారు. బుధవారం



సొలెంవారి కుంటలో రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారుల అనుమతి లేకుండా మట్టి తవ్వకాలకు ఉపయోగించిన టిఎస్04ఎఫ్‌జి9714నెంబరు గల జెసిబిని, మట్టి తొలకానికి వినియోగించిన టిఎస్-26-8872నెంబరు గల ట్రాక్టర్‌ను సీజ్ చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతేడాది కూడా మట్టిమాఫియా ఆగడాలకు దామర చెరువులో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరిపగా గుంతలు ఏర్పడడంతో జినక గౌతమ్ అనే 10వ తరగతి చదువుకునే విద్యార్థి అందులో పడి మృతి చెందినట్లు గుర్తుచేశారు. ఒక విద్యార్థి మరణానికి కారణమైన, మరోవైపు ప్రభుత్వ సొత్తును దొచకపోయే అక్రమ మట్టిదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త

## అంగన్వాడి కేంద్రాలకు మే నెల వేసవి సెలవులివ్వాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్24,ప్రభాతవార్త:*



వచ్చే మే నెలలో వేసవి తీవ్రత పెరుగనున్న నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి దారా స్నేహబిందు మాట్లాడుతూ మే నెల మొత్తం ఎండలు తీవ్రంగా ఉంటాయని వడదెబ్బ వల్ల పసిపిల్లలు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మాదిరిగానే అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపజేయాలని కోరారు. కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సంఘం జిల్లా అధ్యక్షులు బి.సంపూర్ణ, కవిత, వీరలక్ష్మి, ఆండాలు, మల్లికాంబ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 26న జాబ్‌మేళ

*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్24,ప్రభాతవార్త:*

ఫ్లిప్‌కార్డు సంస్థ మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్‌గా పనిచేయుటకు ఈ నెల 26న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్‌మేళాలో పాల్గొనే అభ్యర్థులు పదవ తరగతి, ఆపైన విద్యార్హత కలిగిన పురుష అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్‌ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల వారు జిల్లా ఉపాధి కార్యాలయంలో జరిగే జాబ్‌మేళకు విద్యార్హతల సర్టిఫికెట్‌లతో పాటు డ్రైవింగ్‌లైసెన్స్, ఆధార్, పాన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ వివరాలతో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు హెచ్.ఆర్ మేనేజర్ బి.జ్ఞాన కీర్త్ సెల్:8374054911 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అవయవాలన్నింటిలో నేత్రాలు ప్రధానమైనవి

**-ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్**

*మరిపెడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:*

మానవుని అవయవాల్లోకెల్లా నేత్రాలు అతి ప్రధానమైనవని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. గురువారం మండలంలోని శంకర కంటి ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నుండి ఇప్పటి వరకు 12ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహించి సుమారు 650మందికి ఆపరేషన్‌లు చేయించినట్లు తెలిపారు. ప్రగతిసేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతో పాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో 103మందిని పరీక్షించగా 63మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేయడం జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆపరేషన్‌కు పంపామని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, జిల్లా కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు, జినక సువార్త, శంకర ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్‌లు అమర్‌నాథ్, శివ రంగా, సతీష్, కృష్ణమూర్తి, తులస్యనాయక్, విజయ, అటెండర్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

**-డాక్టర్ మనోహర్ కృష్ణకుమార్**

*మరిపెడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:*



పశువులకు నేటి నుండి మే నెల 14వరకు వేసే ఉచిత గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు వేస్తున్నందున రైతులు పశువులకు టీకాలు వేయించి సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మండల (ఎడ్యెర్ల)పశువైద్యాధికారి డాక్టర్ హెచ్.మనోహర్ కృష్ణకుమార్ కోరారు. గురువారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు వేయించారు. ముందుగా ఏడిడిఎల్ వరంగల్ డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో పశువులకు రక్తనమూనాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2030 సంవత్సరం నాటికి పశువులకు గాలికుంటు వ్యాదిని నిరోధించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మూడు నెలలు దాటిన లేగదూడలకు, సూడి పశువులకు ఈ టీకాలు సురక్షితం అన్నారు. పశువులకు ఈ వ్యాది సోకడం వల్ల ఎదుగుదల కుంటుపడుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఆర్.రాజేశ్వరి, ప్రవీణ్, సత్యనారాయణరెడ్డి, నారంరెడ్డి రంగారెడ్డి, వినయ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కురవి తహశీల్దారుగా శ్వేత

*కురవి,ఏప్రిల్24,ప్రభాతవార్త:*

కురవి మండల తహశీల్దారుగా శ్వేత బాధ్యతలు స్వీకరించారు. గురువారం నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజేందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు అంబటి వెంకటనారాయణలు నూతన తహశీల్దారును మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి**

*కురవి,ఏప్రిల్24,ప్రభాతవార్త:*




రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ భారత రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపునిచ్చారు. గురువారం మండలపార్టీ కార్యాలయంలో ప్రభేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా పాలన చేస్తున్న బిజెపి భారత రాజ్యాంగ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. బిజెపి పాలనపై ప్రజాస్వామిక శక్తులు ఏకమై ప్రతిఘటించాలని కోరారు. మే నెలలో శాఖ మండలం మహాసభలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల ఆత్మ చైర్మన్‌గా నియామకమైన నల్లు సుధాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెలూరి నాగేశ్వరరావు, మండలాల కార్యదర్శులు కరణం రాజన్న, మారగాని బాలకృష్ణ, తురక రమేష్, పొలెపాక వెంకన్న, నాయకులు బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, దొంతు రామ్మూర్తి, నర్సింగం, గురవయ్య, కొమరయ్య, ఉప్పలయ్య, నాగరాజు, వెంకన్న, సారయ్య, వెంకన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కురవి,ఏప్రిల్24,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గుండ్రాతి మడుగు పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి కోరారు. గురువారం మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్‌చైర్మన్ జమలాపురం, దీపక్, కాంగ్రెస్ నేతలు నగేష్, కృష్ణా, సంజీవ, అభినాష్, రైతులు పాల్గొన్నారు.

# ఘర్షణ వాతావరణంలో

## డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ప్రవేశం

చిన్నగూడూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలకేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూంల వద్ద గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.గతంలో గ్రామపంచాయతీ తీర్మాణంలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. వారందరు ఒక్కసారిగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల తాళాలను తీసుకొని ఇండ్లలోకి ప్రవేశించారు.విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్కడకు చేరుకోవడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది.గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులు హైకోర్టును సంప్రదించగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిజమైన పేదవారికి కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు, మండల తహశీల్దారుకు తెలిపినట్లు సమాచారం. ఈ క్రమంలో లబ్ధిదారులు ఇండ్లలోకి ప్రవేశించడంతో తహశీల్దారు అక్కడకు చేరుకొని వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. లబ్ధిదారులు ఇళ్ల ముందు కూర్చొని మాకు ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ రావాలంటూ ధర్నాకు దిగారు. దీంతో సాయంత్రం అక్కడకు చేరుకున్న తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్ ప్రాంతాన్ని పరిశీలించారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించవద్దని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులను హెచ్చరించారు

**తహశీల్దారు వివరణ** :డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఎంపిక ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. వాటిని అనదికారికంగా ఎవరు ఆక్రమించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.




## కోటగుళ్ల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### రాబోయే రోజుల్లో ఆలయం మరింత అభివృద్ధి

### దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత

### కోటగుళ్లలో ప్రత్యేక పూజలు

గణపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



కోటగుళ్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత అన్నారు. గురువారం ఆమె సిబ్బందితో కలిసి కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆలయ నిర్వహణ విషయమై కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 43 సెక్షన్ కింద కోట గుళ్ళు దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ నిర్వహణ పూర్తిగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని ఇందులో తమకు ఎలాంటి ప్రమేయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ అర్చక సంఘం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, డిడిఎన్ అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్,జిల్లా కోశాధికారి సాంబశివుడు, అర్చకులు గురు మూర్తి, చంద్రశేఖర్, రాజు, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు, మామిండ్ల మల్లికార్జున గౌడ్, సభ్యులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, రౌతు కిషోర్, గొర్రె ఎల్లయ్య యాదవ్ చిలువేరు ఉదయాకర్, కొయ్యల గౌతమ్ గౌడ్, సామర్ల నాగరాజు, కొయ్యల రమేష్, , తోట నవీన్, బాలాజీ నవీన్, పెద్ది ప్రశాంత్,ఆరెల్లి ఓంకార్, శంకర్ అంజి, పుప్పాల దీపక్, ఆనంద వర్ధన్, నల్లగొండ రాజు , గణేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతిచెందిన కుటుంబాన్ని వైద్య బృందం సందర్శన

దుగ్గొండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నాంపెల్లి రవళి బుధవారం వడదెబ్బతో మృతిచెందారు. గురువారం దుగ్గొండి ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ సందర్శించారు. ఎలా మృతిచెందారు మృతురాలి కుటుంబాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి అందేవిధంగా చేస్తామన్నారు. మృతురాలి భర్త నాంపెల్లి రాజేందర్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. డా.పృథ్వీరాజ్, హెచ్ఈవో, సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్ వైరు చోరీ చేసిన వ్యక్తి అరెస్టు : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,ఏప్రిల్ 24, ప్రభాతవార్త

రైతుల విద్యుత్ మోటార్‌లకు సంబందించిన వైరు చోరీ చేసిన వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్దానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. గురువారం మండలంలోని రామకృష్ణ క్రాస్‌రొడ్డు వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో పారిపోతున్న వ్యక్తిని నెల్లికుదురుకు చెందిన కూతాటి ప్రసాద్ తండ్రి సురేష్‌ను పట్టుకుని విచారించగా తాము ఆకేరువాగులోని విద్యుత్ మోటర్లకు సంబందించిన దాదాపు 5వందల మీటర్ల వైరు దొంగిలించినట్లు తెలిపారని తెలిపారు.ఈ క్రమంలో ప్రసాద్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు పరశురాం పల్లి గ్రామానికి చెందిన ఉడుత లక్షి శ్రీ, తిరుపతి దంపతులు లక్షీ శ్రీ తండ్రి నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య జ్ఞాపకార్థం ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన లక్షి శ్రీ, తిరుపతి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

గణపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



పరకాల మండలం సీతారాంపురంలో జరిగిన వివాహ విందు కార్యక్రమంలో గణపురం మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య కుమార్తె అనూష, రాజు యాదవ్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే.కరుణాకర్ రెడ్డి గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి.పూర్ణచంద్ర రెడ్డి మాజీ ఎంపీటీసీలు మంద.అశోక్ రెడ్డి చెన్నూరి.రమాదేవి మధూకర్.గ్రామ కమిటీ అధ్యక్షులు ఇల్లబోయిన.భద్రయ్య పిల్లి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు,

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గార్ల, ఏప్రిల్24 ప్రభాతవార్త:

ఆన్‌లైన్ యాప్‌లు, మొబైల్‌ఫోన్‌లో వస్తున్న ఆన్‌లైన లింకు పట్ల జాగ్రత్తలు వహిస్తు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విఐడిఎస్, ఎన్‌జిఓ కౌన్సిలర్ బి.హరిప్రసాద్, బి. భాస్కర్, కె. అమర్‌నాద్,లు సూచించారు. సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ లిట్రసి, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సైబర్‌నేరాలు, కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం చేపట్టి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యలను వివరించి అవగాహన కల్పించారు. మొబైల్‌ఫోన్‌ల ద్వారా అపరిచిత వ్యక్తులు ఫోన్‌లు చేసి మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచిత వ్యక్తుల నంబర్ల ద్వారా మెసేజ్‌లు, లింకులు, లోనులు అందిస్తామని వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని, వాటి మోసాలకు లోను కాకుండా తగు జాగ్రత్తలు వహించాలని అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియపరచాలని కోరారు. ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, భీమాయోజన, తదితర పథకాలపై వివరించి అవగాహన కల్పించారు.



## రేపు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

### తహసిల్దార్ రవికుమార్

మల్హర్‌రావు ప్రభాతవార్త



మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలోని రైతులు,రైతు సంఘాలు మరియు ప్రజాప్రతినిధులు రేపు కొయ్యూరు రైతు వేదికలో జరగబోయే భూభారతి అవగాహన సదస్సుకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తహసీల్దార్ రవికుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ధరణి స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టం భూభారతి ఆర్ ఓ ఆర్ 2025 చట్టంపై అవగాహన కల్పించుటకు గాను ఈనెల 26 శనివారం ఉదయం 10 గంటలకు కొయ్యురు రైతు వేదిక లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని భూభారతి చట్టం గురించి వివరించడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు.

# ఐటీడీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ లలో డిప్యూటేషన్ చేయొచ్చా..?

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కేటాయించిన బడ్జెట్ ఎంత
అక్రమ డిప్యూటేషన్ పేరుతో అధికారుల దోపిడి
అందులో మిగిలిన బడ్జెట్ ఎంత తెలియజేయాలి
అక్రమ డిప్యూటేషన్స్ ఇచ్చిన టి డబ్ల్యూ డీడీ పై చర్యలు తీసుకోవాలి
: తుడుం దెబ్బ



**కొత్తగూడ ఏప్రిల్ 24 ప్రభాత వార్త** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఐటీడీఏ ను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా విద్య వ్యవస్థలో పెద్దపీట వేస్తూ.. పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతుంది. గిరిజన ప్రాంతంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో అనేక వసతుల కోసం, నిత్యవసర సరుకుల కోసం పెద్ద ఎత్తున బడ్జెట్ నిర్వహిస్తే గిరిజన విద్యార్థులకు అంది అందినట్లుగా చూస్తూ.. మిగిలిన బడ్జెట్లు డిప్యూటేషన్లో పేరుతో దోచుకోవాలని, కొత్త కొత్త ఎత్తు గడలతో గిరిజన పిల్లల ధనాన్ని దోపిడీ చేయాలని డిడి చూస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆగమైన రవి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఐటీడీ నుండి మహబూబాబాద్ జిల్లాకు విద్యా వ్యవస్థకు బడ్జెట్ ఎంత కేటాయించారు. అందులో మిగిలిన బడ్జెట్ ఎంత మిగిలి ఉంటే వచ్చే నూతన బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు. మహబూబాబాద్ జిల్లా లోకల్ బాడీ కలెక్టర్ కు మహబూబాద్ జిల్లా లో ఉండబడిన వసతీ గృహాల అధికారులకు అక్రమంగా ఇచ్చిన డిప్యూటేషన్స్ రద్దు చేసి ఎక్కడివారు అక్కడే విధులను నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని, దేశిరామ్ డిడి కార్యాలయం కు వచ్చిన నాటి నుండి అనేక మైన ఆర్థిక దోపిడీ చేస్తున్నాడని, ఇష్టా రాజ్యాంగ కార్యాలయ సిబ్బంది పట్ల దుర్భుగా ప్రవర్తిస్తూ భయానాక వాతావర్ణం సృష్టిస్తూ పాఠశాలలోకి పర్యవేక్షణ కు వెళ్లడం లో కూడా అలసత్వం వహిస్తూ..కేవలం పర్సన్టేజిల కోసమే పని చేస్తూ హాస్టల్ వెల్ఫేర్ అధికారులను, తీవ్ర మనో వేదనకు గురించేస్తుంటాడని ,తక్షణ మే డిడి దేశిరామ్ ను ఈ కార్యాలయం నుంచి బదిలీ చేసి ఆయన అక్రమంగా ఇచ్చిన హెచ్ డబ్ల్యు ఓ డిప్యూటేషన్స్ రద్దు చేయాలనీ, వినతి పత్రం సమర్పణ చేయగా లోకల్ బాడీ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ జిల్లా నాయకులు సిద్దబోయిన బిక్షం, గట్టి సమ్మయ్య అలెం జంపయ్య, సిద్దబోయిన లక్ష్మీ [illegible] నారాయణ లు పాల్గొన్నారు.

# ఒకే రోజు ముగ్గురు ముదిరాజ్ బిడ్డలు మరణం

మరొకరి పరిస్థితి విషమం



**కొత్తగూడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త** దుర్గావరం గ్రామానికి చెందిన జంగ మోనిక ముదిరాజ్,జంగ నవ్య , పొగళ్ళపెల్లి గ్రామం నుండి గువ్వ ప్రేమేష్ ముదిరాజ్ ల మృతదేహాలకు నివాళులు అర్పించిన ముదిరాజ్ మెపా నాయకులు బాధిత ముదిరాజ్ కుటుంబాలను ప్రభుత్వం మంత్రి సీతక్క ఆర్థికంగా ఆదుకోవాలి. బుల్లెట్( నేతి ) లలిత వెంకన్న ముదిరాజ్ పెండ్యాల కృష్ణ ముదిరాజ్ బుధవారం రాత్రి జరిగిన రోడ్ ప్రమాదంలో కొత్తగూడ మండలం దుర్గావరం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముదిరాజ్ కులస్తులు జంగ మోనిక ముదిరాజ్, జంగ నవ్య ముదిరాజ్ లు,అలాగే పొగళ్లపల్లి గ్రామానికి చెందిన గృహప్రవేశ ముదిరాజ్ లు అకాల మరణం చెందడం జరిగింది. ఇదే పొగళ్లపల్లి గ్రామానికి చెందిన కార్తీక్ ముదిరాజ్ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు .విషయం తెలుసుకున్న మెపా లీనిశితి ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ద్వారా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, ముదిరాజ్ మహా సభ రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న ( నేతి లలిత వెంకన్న ముదిరాజ్) లు హాజరై మృత దేహాలకు నివాళులు అర్పించారు. అనంతరం బుల్లెట్( నేతి) లలిత వెంకన్న ముదిరాజ్ మాట్లాడుతూ...ఒకే కుటుంబం లో ఇద్దరితో పాటు ,మరొక్క కుటుంబంలో ఒకరు చనిపోవడం బాధాకరం అని,వీరి కుటుంబాలకు మంత్రి సీతక్క తో అనుబంధంతో ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కోరారు. అనంతరం మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ..జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందరూ ఐక్యమత్యంతో ఉండాలని ఈ కుటుంబాలకు మెపా ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నేతి లలిత ముదిరాజ్, దుర్గావరం గ్రామ ముదిరాజ్ పెద్దలు చింతకాయల లక్ష్మణ్, జంగ సదానందం, జంగ ప్రభాకర్, జల్లి మురళి ముదిరాజ్, ఆర్వపల్లి మహేష్ ముదిరాజ్, గంటల కరుణాకర్ ముదిరాజ్, గండిల ప్రభాకర్ ముదిరాజ్, చింతకాయల రాము ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# క్రికెట్‌లో తలపడిన ఆరు టీములు

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేత



**గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త** గూడూరులో నిర్వహిస్తున్న ధనరాజ్ స్మారక క్రికెట్ క్రీడోత్స వాల్లో గురువారం రెండవ రోజు ఆరు టీములు హోరాహోరీగా తలపడ్డాయి. మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ తనయుడు దివంగత ధనరాజ్ జ్ఞాపకార్థం ఈనెల 23న గూడూరులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కార్క్‌బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభించగా 62 టీములు తమ పేర్లు నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. కాగా రెండవ రోజు గురువారం ఆరు టీములు తలపడగా మహబూబాబాద్, మహదేవునిగూడెం, జంగాలపల్లి టీంలు విజయం సాధించాయి. ఈ మ్యాచ్‌లలో ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులు బాలు, విజయ్, రెహ్మాన్‌లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను మాజీ ఎంపిపి రమేష్‌నాయక్ చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా వారికి స్థానిక సాయి బుక్‌స్టాల్ యజమాని దేసు నరేష్ సహకారంతో అందజేసిన షీల్డులను బహుకరించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు, ఫైనల్ మ్యాచ్‌లో బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్ అవార్డులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడోత్స వాలు విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్చు శివకృష్ణ, యాదగిరి, దేసు నరేష్, మల్లేష్, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పశువులను ఢీకొన్న కారు

గూడూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



వేగంగా వెళుతున్న కారు రోడ్డుపై ఉన్న పశువులను ఢీకొట్టిన సంఘటన మండలంలోని బొద్దుగొండ వద్ద జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ వైపు వెళుతున్న కారు బొద్దుగొండ గ్రామ చివరన రోడ్డు దాటుతున్న పశువులను (రెండు బర్రెలు, ఒక దూడ) బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఒక బర్రె ప్రాణాపాయ స్థితిలో ఉందని, మిగిలిన ఒక బర్రె, ఒక దూడ కూడా తీవ్రంగా గాయపడ్డాయని తెలిపారు. ఈ పశువులు బొద్దుగొండ వాసి ఐలు పుల్లయ్యకు చెందినవని తెలిపారు. ఈ ప్రమాద సంఘటనలో కారు ముందు భాగం ధ్వంసమైందని, కారులో ప్రయాణిస్తున్న వారు క్షేమంగా ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.

# చదువు.. క్రీడల్లో సత్తా చాటుతు విద్యార్థిని లయశ్రీ

ఇంటర్ ఎంఎల్టీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్
సామాన్య కుటుంబంకి చెందిన యశ్రీకి గ్రామస్తుల ప్రశంసలు



**ఐనవోలు, ప్రభాతవార్త** సామాన్య కుటుంబంలో పుట్టిన విద్యార్థిని ఆరూరి లయశ్రీ చదు వుతో పాటు క్రీడల్లో రాణిస్తూ చ దువుకు పేదరికం అడ్డు కాదని నిరూపిస్తూ తమ సత్తా చాటుతుం ది.వివరాల్లోకి వెళితే మండలంలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన ఆశ వర్కర్ ఆరూరి సుమలత ప్రభాకర్ దంపతుల కుమార్తె ఆరూ రి లయ శ్రీ రాయపర్తి సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంఎల్టి గ్రూప్ చదువుతూ బు ధవారం వెలువడిన ఇంటర్ ఫలి తాలలో 991/1000 మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంకు సొంతం చేసుకుంది.అలాగే క్రీడల్లో సైతం సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయిలో సి ల్వర్ మెడల్ సాధించింది.పదో తర గతి వరకు జఫర్గడ్ కస్తూర్బా పాఠ శాలలో విద్యను అభ్యసించి ఉత్త మ ప్రతిభ కనబరిచింది.ఈ మేరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినికి గ్రామస్తులు ప్రశంసల ర్జం కురిపించారు. విద్యార్థినికి ఘన సన్మానం....బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురు వారం ఆరూరి లయ శ్రీని ఘనంగా సన్మానించి అభినందించారు.సందర్భంగా మాజీ సర్పంచ్ కంజర్ల ర మేష్ మాట్లాడుతూ మన గ్రామానికి చెం దిన విద్యార్థిని స్టేట్ ర్యాంకు సా ధించడం గర్వ కారణం అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న లయశ్రీ ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొల్లం ప్రకాష్,మాజీ వార్డు మెంబ ర్లు మంద రజిత కాటబోయిన కుమార్ స్వామి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడదల యా దగిరి, ఆరూరి ఏలియా,నిమ్మాని వెంకటేశ్వర్‌రావు,తాడెం మోహన్, శివమణి నాగరాజు రాజేందర్ పొ న్నం రాజు, ధర్మ తేజ,అక్బర్ తదిత రులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాలలో టి జి టి డబ్ల్యూ ఆర్ సి.ఓ.ఇ పెద్దమ్మగడ్డ గిరిజన విద్యార్థినుల ప్రతిభ

**ప్రభాత వార్తా సుబేదారి:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో పెద్దమ్మగడ్డ,వరంగల్లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో చదివిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు.కళాశాలలో చదువుతున్న 157 మంది విద్యార్థినులు ఇంటర్ పరీక్షలు రాయగా వారిలో 145మంది విద్యార్థులు ఏ గ్రేడ్ ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నందమూరి పద్మిని తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు:ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ లో బి.ప్రగతి 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.ఎన్.అరుణకు988 మార్కులు సాధించడం జరిగిందన్నారు.బై.పీ.సీలో టి.స్వాతి 1000 మార్కులకు గాను 993 మార్కులుసాధించి ప్రథమ స్థానంలో నిలిచారని.బి.కృతిక కు 992 మార్కులు,వి.కళ్యాణి,బి.యశస్విని, బి.శిల్ప లకు 991 మార్కులు వచ్చాయని, ప్రథమ సంవత్సరం లీశిది ఎస్.అమూల్య లకు 470మార్కులకు 466 వచ్చాయి.పి.కీర్తి,బి.లక్ష్మి [illegible] బి.శశిర లకు 465 మార్కులు వచ్చాయి. ఆర్.యశ్వంతి,పి.అశ్విని,బి.చైతన్యలకు 464 మార్కులు వచ్చాయి. బై.పీ.సీలో ఎం.అశ్వానికి 440 మార్కులకు 438 మార్కులు వచ్చాయి. జిచిత్రజానాయక్ కు 436 మార్కులు,బి.యజ్ఞేశ్వరికి 435 మార్కులు కె.ప్రవళికకు434 మార్కులు వచ్చాయి.రెండవ సంవత్సరంలో,78 మందిలో 69 మందికి గాను 1000 మార్కులకు 900 మార్కులకు పైగా వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# సన్నాల సాగుకు రైతులకు ప్రోత్సాహం

**- సన్నబియ్యం పంపిణీ పథకం సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతులు సన్నరకం వరి ధాన్యం సాగుపై ఎక్కువగా దృష్టిసారించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం జిల్లాలోని జిల్లాలోని జాఫర్గఢ్ మండలంలోని రేగడి తండాలో సన్న బియ్యం లబ్ధిదారుడైన భూక్యా కిషన్‌నాయక్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ప్రజలంతా ఈ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రైతులు ఈ సన్న రకం వరి ధాన్యం సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని తెలిపారు.తదనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హత గల ప్రతి పేదవాడికి నాణ్యత గల ఆహారాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతకుముందు సంప్రదాయ దుస్తుల్లో తండా వాసులు వారికి ఆత్మీయంగా స్వాగతం పలికారు.అనంతరం అదే మండలంలోని ఏబీ తండాలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 2కోట్ల 75లక్షలతో శంకుస్థాపన చేసిన 55ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి ముఖ్య అతిథిగా ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కల సాకారమవుతోందన్నారు. ఈ తండాను పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా మోడల్ విలేజ్ గా మారబోతోందని పేర్కొన్నారు. అందుకే గ్రామంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభిం చాలని సూచించారు. 500 నుంచి 550అడుగుల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని, ఇంటి విస్తీర్ణం ఎక్కువగా ఉంటే బిల్లు మంజూరు కావడంలో ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. అందుచేత అధికారులు సూచించిన కొలతలలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి 3500ఇళ్ల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.జిల్లాకు సంబంధించి 12మండలాల్లో ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇవ్వామన్నారు.. ఇప్పటి వరకు దాదాపు 600 మందికి ఇళ్లను మంజూరు చేయగా, అందులో 350ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయిందని, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగిన 130ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నగదు వారి ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. ఈ మేరకు ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.గురువారం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పనులు పర్యవేక్షకు ఒక్కో జిల్లా అధికారికి పర్యవేక్షణ అధికారులుగా నియమించామని, ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత



సమయంలో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత పుష్కరాలు చేయడం మన లక్ష్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణకు ఇన్సినెటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపుల నిర్వాహణపై సమీక్షా

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి ఐ డి ఓ సి నందు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాల గురించి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది పుష్కరాల యందు అవసరమైనటువంటి డాక్టర్స్ గురించి స్టాఫ్ గురించి క్యాంపుల గురించి డిస్కస్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఆరోగ్య వైద్యాధికారిడాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. మెయిన్ క్యాంప్ కాళేశ్వరం నందు ఆర్థోపెడిక్ డాక్టర్, అనేస్తీసియా డాక్టర్,జనరల్ మెడిసిన్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ కావాలని తెలియజేయడం జరిగింది. జిల్లా ఆస్పత్రి నుండి సూపరిండెంట్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ స్పెషలిస్ట్ డాక్టర్లు తమ వద్ద తక్కువగా ఉన్నారని హాస్పిటల్ నిర్వహణకు వారి సేవలు చాలా



అవసరమని, పుష్కరాల నిర్వహణకు వేరే డిస్ట్రిక్ట్ నుండి స్పెషల్ డాక్టర్స్ ని తీసుకోవాలని సూచించారు. నేడు అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భముగా ర్యాలీ, వారి వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని డిఎంహెచ్ఓ తెలియజేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికలఫీసర్లు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలసిన కలెక్టర్

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్24,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అబ్దుల్ రఫిని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జిల్లాకు సంబంధించిన విషయాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.

## భూ భారతితోనే భూసమస్యలు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి (భూమిపై హక్కుల రికార్డు చట్టం)తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదికలో తహసీల్దార్ ప్రకాష్‌రావు అధ్యక్షతన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్ ఓఆర్ చట్టం భూభారతి తో సులభంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు మోకాపై ఏళ్ల తరబడిగా ఉండి పట్టాదారు పాసుపుస్తకం పొందని వారికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాట్లు జరిగినా సరిదిద్దేందుకు అధికారులు అవకాశం ఉండేది కాదని, రైతులు, పేదలు కోర్టుల చుట్టూ తిరగాల్సివచ్చేదన్నారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందన్నారు. గతంలో పేద రైతులు భూ సమస్యలపై తమకు ఫిర్యాదు. చేసినా వారికి న్యాయం చేయలేక నిస్సహాయంగా ఉండాల్సి వచ్చేదని, భూ భారతితో బాధితులకు సాయంచేసే అవకాశం లభించిందన్నారు. భూభారతి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజునే పట్టాదార్ పాసుస్తకం అందుతుందని తెలిపారు. పాతఆర్జీలకు, సాదా బైనామాలకు భూ భారతిలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అనంతరం రైతుల అడిగిన సమస్యలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, డీ.ఏ.ఓ రామారావు నాయక్, అడిషనల్ కలెక్టర్ సుహాసిని, తహసీల్దార్ ప్రకాష్‌రావు, మండల వ్యవసాయశాఖ అధికారి విద్యాకర్‌రెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున్, డిప్యూటీ తహశీల్దార్ ఫణికిశోర్, వివిధ గ్రామాల ఏఈవోలు, వివిధ పార్టీల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య లైసెన్స్‌తప్పనిసరిగా కలిగి ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

*జనగామ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*

జనగామ మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన మహేంద్ర షో రూంను పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే షో రూం కొలతలు తీయించి, సిబ్బందికి సూచనలు చేశారు. దుకాణాల యజమానులు వాణిజ్య లైసెన్స్ (అనుజ్ఞాపత్రం)ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అదే విధంగా పాత వాణిజ్య లైసెన్స్‌లను కూడా పునరుద్ధరించుకోవాలని తెలిపారు.అదే విధంగా పురపాలక పరిధిలో నివాసానికి అనుకూలంగా లేని, శిథిలావస్థలో గల ఇళ్లకు పన్ను వస్తున్నటువంటి ఇళ్లను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## పరిశోధకులకు ప్రభుత్వాలు ఆర్థిక చేయూతనివ్వాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :



కాకతీయ విశ్వ విద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో గురువారం వారంరోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాలుగో రోజు జరిగింది. ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్.వి.శోభ హాజరై మాట్లా డుతూ భారత దేశంలో సామాజికశాస్త్ర పరిశోధనలో సమస్యలు సవాళ్ళు అనే అంశంపై మాట్లాడుతూ ప్రాచీన కాలంలో భారత దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలలో నాటి నుంచి సామాజిక శాస్త్ర పరిశోధనలు జరుగుతున్నాయని పరిశోధకులు సామాజిక రుగ్మతలపై సామాజిక సమస్యలపై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలని దాని కనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధకులకు ఆర్థిక చేయూతను అందించాలని తెలియజేశారు. మరో ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి.నరసింహారావు సామాజిక శాస్త్ర పరిశోధన వెనుకబాటుకు గల కారణాలు సమకాలిక అధ్యయనం అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు నిబద్ధతతో పనిచేయాలని నిరంతరం మార్పుకు లోనవుతున్న మానవ ప్రవృత్తిని అధ్యయనం చేయడం ప్రకృతి, భౌతిక శాస్త్రాల కంటే కూడా చాలా కష్టతరమైనదని అందుకూనాను పరిశోధకుడు నిరంతరం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయవలసిన అవసరం ఉందని దానికి ప్రభుత్వాలు కూడా తగు ఆర్థిక సహకారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశోధన పత్రాలతో పార్ట్ టైం అధ్యాపకుల నిరసన

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :



కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకులు జాతీయ అంతర్జాతీయ పరిశోధన పత్రాలను ప్రదర్శిస్తూ కేయూ పరిపాలన భవనముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైమ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 900మంది పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులకు వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ 21 రద్దు చేసి పార్ట్ టైం అధ్యాపకులు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. జీవో నెంబర్ 21 మార్గదర్శకాలలో మార్పులు చేసి పార్ట్ టైం అధ్యాపకులకు అధిక ప్రాధాన్య ఇవ్వాలని, కొత్త రిక్రూట్మెంట్ ప్రక్రియలో పార్ట్ టైం అధ్యాపకులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు టైం స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు డిపార్ట్మెంటల్ కమిటీల ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి రోస్టర్ పాయింట్ లో వీసీ నామిని తో సబ్జెక్ట్ ఎక్స్పర్ట్తో ఇంటర్వ్యూ జరిపి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడ్డాం కాబట్టి పార్ట్ టైం అధ్యాపకులకే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్, డాక్టర్ ఫణీంద్ర కుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ మాధవి, డాక్టర్ సరిత, డాక్టర్ మయూరి, డాక్టర్ రమేష్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సద్గుణ, డాక్టర్ కవిత, డాక్టర్ మోనిక తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల రెగ్యులరైజేషన్ కై యూజీసీతో సంప్రదింపులు చేస్తాం

### -బిజెపి మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :



గత ఆరు రోజులుగా రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ తో చేస్తున్న సమ్మెకు గురువారం మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ సిపిఎం జిల్లా కార్యదర్శి సూరం ప్రభాకర్ రెడ్డిలు విచ్చేసి తమ సంఘీభావాన్ని మద్దతును తెలియజేశారు. గురువారం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు సెకండ్ గేటు వద్దకి డబ్బు చప్పులతో నిర్వహించిన ర్యాలీని బిజెపి మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు మరియు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగానే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ను రెగ్యులరైజ్ చేసేటటువంటి ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు ఏర్పడిన వాటిని పరిష్కరించే దిశగా యూజీసీతో మాట్లాడతామని, కాంగ్రెస్ ప్రభుత్వము యూనివర్సిటీలను సజీవంగా నిలబెట్టడానికి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేయడం జరిగింది. అంతేగాకుండా ఉన్నతమైన యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పార్టీపై ఉంటుందని గత కొన్ని నెలలుగా యూనివర్సిటీలలో సంక్షోభం తలెత్తితే కనీసం తెలిసి మాట్లాడలేని పరిస్థితులు దాపరివాయని వారు ప్రశ్నించారు. తదనంతరము కాంట్రాక్ట్ అధ్యాపకులు సెకండ్ గేట్ ఎదురుగా మానవహారం నిర్వహించి ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీ రెండవ గేటు నుండి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మీదుగా సమ్మె శిబిరం వరకు కొనసాగింది. అనంతరం ఆరవ రోజు సమ్మెను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి సూరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలలో పాఠాలు బోధించే అధ్యాపకులు అభద్రత భావంతో రోడ్ల మీదకు వచ్చే ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు తమకు పట్టలేనట్లుగా ఉంటున్నాయని, ఉద్యమాలే అంతిమ విజయాలు సాధిస్తాయని, ఈ సమ్మె కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలను భాగస్వాములను చేస్తూ కొత్త కొత్త ఆందోళన రూపాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని, అప్పుడు మాత్రమే ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరిస్తుంది అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుల పుట్ట రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్, డివైఎఫ్ఐ కార్యదర్శి దొగ్గేలా తిరుపతి తమ సంఘీభావాన్ని వ్యక్త చేయడం జరిగింది. అంతేకాకుండా వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థి సంఘాల బాధ్యులు కూడా మద్దతును తెలియజేశారు. అనంతరం వంటావార్పు కార్యక్రమాన్ని కూడా కాంట్రాక్ట అధ్యాపకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీ కరుణాకర్ రావు, సంకినేని వెంకన్న, అంజనరావు, ఆశీర్వాదం, శ్రీధర్ కుమార్ లోద్, డా. సాదు రాజేష్, డా. మాదాసి కనకయ్య, జూల సత్య, ఆరూరి సూర్యం, సూర్యనారాయణ, చంద్రశేఖర్, నాగయ్య, రఘువర్ధన్‌రెడ్డి, మధుకర్,శ్రీదేవి, శ్రీలత, కవిత, కల్పన,వాణిశ్రీ, శ్రీజ, దీప్తి, గడ్డం కృష్ణ, సుచరిత పాల్, తూర్పటి వెంకటేష్, కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు

## పాలమూరు సాహిత్య వేతలు ఆర్ట్స్ కళాశాల సందర్శన

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్రంలోని పాలమూరు జిల్లాకు చెందిన 22మంది తెలుగు సాహిత్యవేతలు గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శించారు. వీరు ప్రధానంగా వరంగల్లోని సాహిత్య కారుల జన్మ స్థలాలను, నివాస స్థలాలను సందర్శనలో భాగంగా ఆర్ట్స్ కళాశాల మొదటి ప్రిన్సిపాల్ ప్రముఖ సాహిత్యవేత ఆచార్య రాయపోలు సుబ్బారావు పనిచేసిన చోటును సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. వీరు పాలమూరు జిల్లా నుండి బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాహిత్యకారుల వెంట ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, సాహిత్యవేతలు రామశాస్త్రి, విఆర్ విద్యార్థి వీరివెంట ఉన్నారు. సాహిత్యవేతలకు కళాశాల యొక్క గొప్పతనాన్ని ఆచార్య బన్న ఐలయ్య తెలియజేశారు ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి విద్యా కేంద్రమైన ఆర్ట్స్ కళాశాల 100సంవత్సరాల చరిత్ర కలిగిన చారిత్రాత్మకమైన విద్యాసంస్థ అని సాహిత్యలకు తెలియజేశారు. పాలమూరు సాహిత్యవేతలకు ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ ఆదిరెడ్డి, హరికుమార్ బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను పెంచేందుకు కృషి చేయాలి

గార్ల, ఏప్రిల్24 (ప్రభాతవార్త):

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలందించాలని, సాధారణ ప్రసవాలపై భయాందోళను, అనుమానాలను తొలగిస్తు అవగాహన పెంచి సాధారణ ప్రసవాలను పెంచడానికి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రుల పరిసరాలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలన్నారు. నిత్యం రోగులకు అందుబాటులో ఉంటు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హనుమంతరావు, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

## ఎల్కతుర్తి జంక్షన్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

### కుడా చైర్మన్,బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### ఎల్కతుర్తి జంక్షన్ పనుల పురోగతి పరిశీలన

### మూడు జిల్లా లకు తలమానికం గా నిలువనున్న జంక్షన్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి జంక్షన్ ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని కుడా చైర్మన్/ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కుడా అధికారులను ఆదేశించారు. ఎల్కతుర్తి బస్ స్టాండ్ సమీపం లో ప్రధాన కూడలిని వైస్ చైర్మన్ గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించి జంక్షన్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేయడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ వరంగల్ సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు ఈ కూడలి తలామానికంగా నిలిచేలా పెద్ద విస్తీర్ణంలో జంక్షన్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, ఇప్పటికే 80 !! సివిల్ పనులైన మిగిలిన ఐలాండ్, సెంట్రల్ మీడియన్ పూర్తి కావడం జరిగిందని, మిగిలిన ఫుర్నిషింగ్, గ్రీనరీ పనుల ను వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

